# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




## 9వ రోజు శ్రీ మహిషాసురమర్ధనీ దేవిగా అమ్మవారి దర్శనం

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దేవీ నవరాత్రులలో తొమ్మిదవ అవతారం సిద్ధి ధాత్రి | మహిషాసురమర్దిని అవతారం. కొన్ని ప్రాంతాలలో అమ్మవారిని ఈ రోజు సిద్ధి ధాత్రిగా పూజిస్తారు. దుర్గామాత తొమ్మిదవ శక్తి రూపం సిద్ధి ధాత్రి. ఈమె సర్వ సిద్ధులను ప్రసాదించే శక్తి అవతారం.నవరాత్రి 9 రోజులు 9 అలంకరణలు 9 రకాల దేవతారాధనలు 9 రకాల నైవేద్యములు ఆచరించడం విశేషం. ఈ రోజు ఆశ్వయుజ మాస శుక్ల పక్ష నవమి, దీనినే మహర్నవమి అనెదరు. ఈరోజు అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధినిగా దేవిగా పూజించాలి.అమ్మవారిని నీలము రంగు వస్త్రముతో అలంకరించాలి. బెల్లము పరమాన్నము నైవేద్యముగా సమర్పించాలి. ఈరోజు అమ్మవారు మహిషాసురుని సంహరించిన ట్లుగా పురాణాలు తెలియచేస్తున్నాయి.


సంపుటి:13 సంచిక:147 శుక్రవారం అక్టోబర్ 11, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu Circulated at AndhraPradesh & Telangana


## దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:- విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో దర్శనమిస్తున్నారు.. ఆలయానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పులకించారు.దుర్గముడనే రాక్షస సంహారం చేసిన శక్తిస్వరూపం దుర్గాదేవి. కోటిసూర్య ప్రభలతో వెలుగొందే ఈ దేవి భక్తులను సర్వదుర్గతుల నుంచి కాపాడుతుంది. ఈమె మహా ప్రకృతి స్వరూపిణి. ఈ తల్లి ఉపాసన ద్వారా ఈతి బాధలు నశిస్తాయి. గ్రహబాధలు తొలగుతాయి. ఎర్రని వస్త్రాలు ధరించి, ఎర్రని పూలు, అక్షతలతో అమ్మను పూజించి, పులగం నివేదన చేయాలి. ఓం దుం దుర్గాయై నమః అనే మంత్రాన్ని జపించాలి. దుర్గాసూక్తం, లలిత అష్టోత్తరం, దుర్గాస్తోత్రాలు పారాయణ చేయాలి. వేదపండితులను ఈరోజు సత్కరిస్తే అమ్మ సంతోషిస్తుంది.

# రతన్ టాటాకు కన్నీటి వీడ్కోలు

## - వర్లి శ్మశానవాటికలో ముగిసిన అంత్యక్రియలు





మహారాష్ట్ర:పారిశ్రామిక దిగ్గజం, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా అంత్యక్రియలు గురువారం సాయంత్రం ముగిశాయి. ముంబైలోని వర్లి శ్మశాన వాటికలో మహారాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. పోలీసులు గాల్లోకి తుపాకులు పేల్చి గౌరవ వందనం సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున హోంమంత్రి అమిత్ షా అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు హాజరయ్యారు.

అమిత్ షా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఇతర నేతలు రతన్ టాటా పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అంతకు ముందు ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్ నుంచి వర్లి శ్మశానవాటిక వరకూ రతన్ టాటా అంతిమయాత్ర సాగింది.

ఆ మహనీయుణ్ని కడసారి చూసేందుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. రతన్ టాటా అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. రతన్ టాటా పార్సీ మతస్థుడైనప్పటికీ ఎలక్ట్రిక్ శ్మశాన వాటికలోనే ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

# ఓ మహిళా మేలుకో!



''మహిళ ఇక నిదుర నుంచి మేలుకో తరతరాల నీ దుస్థితి తెలుసుకో చలో ముందుకు భయాలెందు కుస్వశక్తి చూపి సాగు ముందుకు! "అని 1993 లో మేడం అను తెలుగు చిత్రం లో సిరివెన్నెల సీతారామ శాస్త్రి రాసిన గీతం ఇంకా ఎన్నో ఉత్సాహ పరిచే గీతాలు రచనలు కూడా నిన్ను ఇంకా నిదుర నుండి లేపలేదా?!లే! నిదుర లేచి నిలబడు!ఎదురు తిరిగి కలబడు!జననం నీవే, గమనం నీవే!స్రుష్టివి నీవే, కర్తవు నీవే!కర్మవు నీవే, ఈ జగమంతా నీవే! లే! నిన్ను తూలనలాడే వారికి, నువ్వు ఆర్థికంగా బలపడగలవని చూపించు!సమాజంలో నిన్ను తక్కువగా చూసేవారికి, నువ్వు గౌరవంగా బ్రతకగలవని చూపించు! నిన్ను ఏడిపించే వారికి, నీ ముఖంలో చిరునవ్వు చూపించు!అహర్నిశలు కష్టపడి, నీ సత్తా చూపించు!భారతదేశంలో ఆడపిల్ల జీవితమంతా ఆకాంక్షలతో కూడి ఉంటుంది. ఎన్నో ఆంక్షలు, ఎన్నో అవమానాలు, ఎన్నో అధిపత్యాలు. అవన్నీ ధాటుకుని అవకాశల కోసం ఇప్పుడుప్పుడే బయటికి వస్తుంటే, కొంత మంది క్రూరమృగాలకు, వారి ఆరాచకాలకు బలి అవుతున్నావు... ఆడదానికి, ఆడదే పెద్ద శత్రువు అయి కుళ్లు, కుట్రలు, కుతంత్రాలు చేసి, పైకి ఎదగాలని నిరంతర కృషి చేసి, కష్టపడే ఆడపిల్లలు బలి అవుతున్నారు. ఆడపిల్ల గా పుడితే అదృష్టంగా భావించే రోజులు పోయి, ఆడపిల్ల పుడితేనే, బయపడేంత దుస్థితికి దిగజారిన సమాజంలో జీవిస్తున్నాం అని చెప్పుకోడానికి సిగ్గుపడుతున్నారు.లే! సమాజంలో ఆడపిల్లలు బయపడే రోజులు పోయి, బయపెట్టే రోజులు వచ్చాయని చూపించు!ఎన్నో రంగాల్లో పైకి ఎదిగిన నువ్వు, ఈ క్రూరమృగాల చేతుల్లో ఇంకా బలి అవ్వటం చూసి, సమాజంలోని సాటి మనుషులు స్పందించాలి! అలా స్పందించని వారికి నీ విలువ ఏంటి అని చూపించు!లే! నిన్ను నువ్వే రక్షించుకో! నీకు నువ్వే న్యాయం చేసుకో! నిన్ను చిన్న చూపు చూస్తే, ఊరుకోకు! ఏ విషయంలోనూ నువ్వు, ఎవరికి తీసిపోవు! నీ సంగతేంటో అందరూ తెల్సుకుంటారు పోను పోనూ!ఈ క్రూర మృగాలకు తోడు, ఆడపిల్లను బలి చెయ్యటానికి, ఇంకొక ఆడది తోడవ్వటం సిగ్గుచేటు! ఇలా చేసే ఆడవారికి కూడా, వారి ఇళ్ళల్లో తల్లి, కూతురు, అక్క, చెల్లి ఉన్నారని గుర్తు రారా?! లేక నువ్వు ఒక ఆడదానివనే విషయం మర్చిపోతున్నావా?!ఆడపిల్లకు ఇంకొక ఆడపిల్ల తోడు ఉండాలి కానీ ఈ సమాజంలో నీకు నువ్వే శత్రువు అయ్యి, మృగాలకు బలాన్నిచ్చి నిన్ను నువ్వు చులకన చేసుకుంటున్నావు. లే! నీచపు పనులు చేసే వారిని ఆపు! నీకు జరిగే అన్యాయాలు అరికట్టు! నిదుర లేచి నిలబడు!ఎదురు తిరిగి కలబడు!పోయేదేముంది మహా అయితే ప్రాణమే కదా!ఓమహిళా ఇకనైనా మేలుకో.... ఈ దసరా నవరాత్రులలో అమ్మవారి దశావతారాలెత్తినట్టు శక్తి వై చండీ వై విజృంభించు. శైలపుత్రివై, సకల శక్తి సామర్థ్యాలను, యశస్సును, కలిగి ఉండు. . బాలా త్రిపుర సుందరి వలే మనసు, బుద్ధి, చిత్తం, అహంకారం ఆధినంలో ఉంచుకో. గాయత్రీ దేవి లో ఉన్న బ్రహ్మ జ్ఞానాన్ని పెంచుకో. లలితా దేవి వలే సుఖంగ శక్తి స్వరూపిణివై జీవించు. సరస్వతీ దేవిలో ఉన్న సంగీత సాహిత్యాన్ని బుద్ధి వికాసాన్ని విద్యను అభ్యసించుకో. అన్నపూర్ణా దేవి లాగా ఐశ్వర్య సిద్ధి తో వెదజల్లి, ధన ధాన్య ఐశ్వర్య ధనం చేసి ఇంకొకరికి జీవనధారం కల్పించే తల్లివి అవ్వు. మహా లక్ష్మి దేవిగా అభివృద్ధి కి సహకరించు ... దుర్గా దేవి లాగ శత్రు పీడనం తొలగించుకో. మహిషాసురమర్దిని దేవి వలే మహా శక్తి వై భయాన్ని తొలగించుకుని సర్వకార్యాల్లో విజయం సాధించు. . రాజ రాజేశ్వరి దేవి అయి అనంత శక్తి స్వరూపిణివై అదిష్టించు. అన్నింటా అధిగమించు అవరోధాలు ఎదుర్కొని ఆదిపరాశక్తి వలె అవతరించు అన్యాయం పై అలుపెరగని పోరాటం చెయ్ అన్నిటా విజయ దుందుభి మోగించాలాని కాంక్షిస్తూ...

-కృష్ణ సింధు
ప్రజాభూమి ప్రతినిధి
(కల్చరల్&క్రైమ్)

# అర్చకులకు స్వయం ప్రతిపత్తి

### ఈ మేరకు గురువారం కీలక ఉత్వర్వుల జారీ

### యాగాలు, కుంభాభిషేకాలు, పూజలు, ఇతర సేవల్లో అధికారుల పాత్ర పరిమితం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- అర్చకుల విషయంలో సర్కార్ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. అర్చకులకు స్వయం ప్రతిపత్తి కల్పించింది. ప్రభుత్వ నిర్ణయంతో ఆలయాల్లో అర్చకులకు సర్వాధికారాలు కల్పించినట్టయింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఇకపై దేవదాయ కమిషనర్ సహా ఏ స్థాయి జిల్లా అధికారి అయినా వైదిక విధుల్లో జోక్యం చేసుకోవడానికి వీల్లేదు. దీంతో యాగాలు, కుంభాభిషేకాలు, పూజలు, ఇతర సేవల్లో అధికారుల పాత్ర పరిమితంగానే ఉండనుంది. ఆధ్యాత్మిక విధుల విషయంలో ఏ విషయంలో అయినా సరే తుది నిర్ణయం తీసుకునే అధికారం అర్చకులకే ఉంటుంది. అవసరమైతే ఈఓలు వైదిక కమిటీలు వేసుకునే వెసులుబాటు ఉంది. ఏదైనా ఆధ్యాత్మిక విషయాల్లో ఏకాభిప్రాయం కుదరకుంటే పీఠాధిపతుల సలహాలు తీసుకోవచ్చు. ఇక ఆలయాల ఆగమ శాస్త్రాల ప్రకారం వైదిక విధులు నిర్వహించుకునేందుకు అర్చకులకు వెసులుబాటు లభిస్తుంది.





# వ్యాపార రంగంలో రతన్ టాటా వంటి వారు ఎంతో అరుదు

### ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు,లోకేష్

2

ప్రఖ్యాత పారిశ్రామిక రతన్ టాటా పార్థివదేహాన్ని ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్ద ఉన్న నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (ఎన్సీపీఏ)కి తరలించారు. ప్రముఖులు, అభిమానులు, ప్రజలు ఎన్సీపీఏలో రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో , ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కూడా రతన్ టాటా భౌతికకాయాన్ని కడసారి వీక్షించి, ఆ దిగ్గజ వ్యాపారవేత్తకు నివాళులు అర్పించారు.

## విలువలు, విశ్వసనీయతే మనకు శ్రీరామరక్ష



2

## ప్రతి తరానికి ఆదర్శప్రాయుడు రతన్ టాటా: పవన్ కల్యాణ్



## రతన్ టాటాకు క్యాబినెట్ నివాళి



2

## సాహిత్యంలో దక్షిణ కొరియా రచయితకు నోబెల్



స్టాకహేోం : సాహిత్యంలో నోబెల్ బహుమతి దక్షిణ కొరియా రచయిత హాన్‌కాంగ్‌ను వరించింది. గత మూడు రోజులుగా సైన్స్ విభాగాల్లో బహుమతులు ప్రకటిస్తున్న నోబెల్ బృందం వరుసగా గురువారం సాహిత్యంలో ఈ అవార్డును ప్రకటించింది.

మిగతా 2లో

# సొంత నిధులతో క్రీడా మైదానం

### దాతృతం చాటుకున్న పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అన్నమయ్య జిల్లాలోని మైసూరవారి పల్లి పాఠశాలకు పవన్ తన సొంత నిధులతో క్రీడా మైదానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరవారిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన భూమిని అన్నమయ్య జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి అందజేశారు. పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ నుంచి రూ. 60 లక్షలు వెచ్చించి పాఠశాలకు సమీపంలో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశారు.

మిగతా 2లో



ప్రజాభూమి

## బీజేపీ కార్యాలయానికి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిశారు. తన మనుమరాలి పెళ్లికి కేంద్రమంత్రిని ఆహ్వానించేందుకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లారు.కిషన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నారని తెలియడంతో తన అల్లుడు మర్రి రాజశేఖరరెడ్డితో కలిసి ఆయన నేరుగా అక్కడకు వెళ్లి పెళ్లి పత్రికను అందించారు. తన మనుమరాలి పెళ్లికి రావాలని ఆహ్వానించారు. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మల్లారెడ్డి వారికి కూడా ఆహ్వాన పత్రికను అందించారు.

# సాహిత్యంలో దక్షిణ కొరియా రచయితకు నోబెల్

మొదటిపేజీ తరువాయి
చారిత్రక గాయాలను ఎదుర్కొంటూ, మానవ జీవితంలోని దుర్బలత్వాన్ని బట్టబయలు చేసే హృద్యమైన కవిత్వానికి నోబెల్ బహుమతి లభించింది. కాగా, దక్షిణ కొరియా రచయిత నోబెల్ బహుమతికి ఎంపిక కావడం ఇదే మొదటిసారి.53 ఏళ్ల హాన్ కాంగ్ 1993లో 'లిటరేచర్ అండ్ సొసైటీ' అనే మ్యాగజైన్‌లో అనేక కవితలను ప్రచురించడం ద్వారా తన వృత్తిని ప్రారంభించింది. 1995లో 'లవ్ ఆఫ్ యెయోసు' అనే చిన్న కథా సంకలనంతో ఆమె గద్య ప్రవేశం జరిగింది, ఆ తర్వాత అనేక ఇతర గద్య రచనలు, నవలలు మరియు చిన్న కథలు రెండూ వచ్చాయి. 2016లో 'ది వెజిటేరియన్' అన్న నవలకు అంతర్జాతీయ బుకర్ ప్రైజ్‌ను గెలుచుకున్నారు. మాంసం తినడం మానేయాలని మహిళ తీసుకున్న నిర్ణయం వల్ల కలిగిన వినాశకరమైన పరిణామాలను ఈ నవల వివరిస్తుంది.సాహిత్యంలో నోబెల్ బహుమతిని 1901 నుండి ప్రదానం చేస్తున్నారు, సంవత్సరాలుగా 120 మంది గ్రహీతలతో. మొత్తం 116 సార్లు అవార్డు అందించబడింది, వారిలో 103 మంది పురుషులకు మరియు 17 మంది మహిళలకు మాత్రమే ఉన్నారు — ఇది బహుమతి చరిత్రలో కొనసాగిన అద్భుతమైన లింగ అసమానత.అమెరికన్లు విక్టర్ అంబ్రోస్ మరియు గ్యారీ రువ్కున్ అక్టోబర్ 7న మెడిసిన్ బహుమతిని గెలుచుకోవడంతో నోబెల్ ప్రకటనలు ప్రారంభమయ్యాయి. జాన్ హాప్‌ఫీల్డ్, జియోఫ్రీ హింటన్ మంగళవారం ఫిజిక్స్ నోబెల్ గెలుచుకున్నారు. బుధవారం, నవల ప్రోటీన్‌లను డీకోడ్ చేయడానికి మరియు రూపకల్పన చేయడానికి శక్తివంతమైన పద్ధతులను కనుగొన్న ముగ్గురు శాస్త్రవేత్తలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. నోబెల్ శాంతి బహుమతిని రేపు ప్రకటించనున్నారు. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అక్టోబర్ 14న ప్రదానం చేయనున్నారు. 1901 నుండి ప్రతి సంవత్సరం శాస్త్రాలు, సాహిత్యం, శాంతిలో సాధించిన విజయాలకు నోబెల్ బహుమతిని ప్రకటిస్తున్నారు. డైనమైట్‌ను కనిపెట్టిన స్వీడిష్ రసాయన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వీలునామా మేరకు ఈ బహుమతిని ఏర్పాటు చేశారు.

# సొంత నిధులతో క్రీడా మైదానం

మొదటిపేజీ తరువాయి
ఈ స్థలాన్ని మైసూరవారిపల్లి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించిన సందర్భంగా మైసూరవారిపల్లి గ్రామ సభలో స్వయంగా పాల్గొనడం జరిగింది. ఈ సభలో ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆట స్థలానికి భూమి కేటాయించాలని వినతిపత్రం ఇచ్చారు. పంచాయతీ పరిధిలో ఎంతో కొంత ప్రభుత్వ భూమి ఉంటుంది కదా కేటాయించవచ్చు అనుకుంటే మైసూరవారిపల్లికి సెంటు ప్రభుత్వ భూమి కూడా లేదు అని తెలిసింది. ప్రతి ఒక్కరు మన పిల్లలు దృఢంగా తయారు కావాలి. చదువుకోవాలి. మానసికంగా ఎదగాలి అని కోరుకుంటాము.పాఠశాలల్లో పరిస్థితులు చూస్తే అగ్గిపెట్టె ల్లాంటి గదుల్లో పెట్టేస్తాం. ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేక పిల్లలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. నేను రాజకీయాల్లోకి రాక ముందే ప్రజలకు ఏదైనా చేద్దామన్న ఉద్దేశంతో ఎన్జీవోగా 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' పేరిట ఓ ట్రస్టు మొదలు పెట్టాను. అవసరం ఉన్న చోట చదువుకునే విద్యార్థులకు సాయం చేయడం, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం దాని ఉద్దేశం. ఎంతో మంది చదువులకు సాయం చేసినా బయటకి చెప్పుకోవడం అలవాటు లేదు. అయితే మైసూరవారిపల్లి పాఠశాల కోసం స్థలం అడిగితే ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు.

ప్రాథమిక వైద్య శాల కోసం మాత్రం కారుమంచి నారాయణ స్థలం ఇస్తానన్నారు.ఆట స్థలం కోసం రూ. 20 లక్షలు సొంత ట్రస్ట్ నుంచి ఇచ్చేందుకు ముందుకు వచ్చాను. మిగిలిన మొత్తం దాతల సహకారం తీసుకోమని చెప్పాను. దసరా లోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని గ్రామ సభలో మాటిచ్చాము. రెండు రోజుల క్రితం కార్యాలయం అధికారులు ఆట స్థలం వ్యవహారంలో ముందుకు వెళ్లలేకపోతున్న విషయాన్ని తెలియపరిచారు. చివరికి రూ. 60 లక్షలు సొంత ట్రస్టు నుంచే ఇచ్చేయాలని నిర్ణయించాము. ఆట స్థలం కోసం పగడాల పద్మావతి భూమిని గుర్తించాము. ఆమె కూడా పిల్లల కోసం విక్రయించేందుకు ముందుకు రావడంతో కొనుగోలు చేసి పిల్లల కోసం ఆట స్థలం సమకూర్చాము" అన్నారు.మైసూరవారిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆట స్థలం కోసం భూమి విక్రయించిన పగడాల పద్మావతి గారిని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ సందర్భంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీ బాల్, ఫుట్ బాల్, చెస్ బోర్డు తదితర క్రీడా పరికరాలు రెండు సెట్లు బహూకరించారు. విద్యార్థులు, స్థల విక్రేతలతోపాటు ఆట స్థలం ఏర్పాటుకు సహకరించిన పార్టీ నాయకులు, అధికారులను అభినందించారు.

# వరద బాధితులకు మదతుగా వైయస్ఆర్‌సీపీ దీక్ష

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:
వరద బాధితులకు వైయస్ఆర్‌సీపీ మద్దతుగా కదిలింది. వరద బాధితులకు తక్షణమే నష్ట పరిహారం ఇవ్వాలని వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దీక్ష కొనసాగుతుంది. నిరాహార దీక్షలో వరద బాధితులు, వైయస్ఆర్‌సీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ నేతలు మాట్లాడారు.

బాధితులకు తోడుగా ఉంటాం: దేవినేని అవినాష్

వరద బాధితులకు మద్దతుగా వైయస్ఆర్‌సీపీ ఉంటుందని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ పేర్కొన్నారు. వరద బాధితులకు అన్ని విధాల తోడుగా ఉండడానికి నిరాహార దీక్ష చేస్తున్నామన్నారు. చంద్రబాబు వల్లనే వరదలు వచ్చాయని ఆయన విమర్శించారు. మైలవరం, జగ్గయ్యపేట, విజయవాడ సింగ్‌నగర్, ఇతర ప్రాంతాలు వరదల్లో ప్రజలు ఉన్నారని, వరదల్లో నష్టపోయిన వారికి ఒక్కరికి నష్ట పరిహారం అందించలేదని ధ్వజమెత్తారు. రోజు కలెక్టరేట్ వద్ద వరద బాధితులు పడిగాపులు పడుతున్నారు. వరద బాధితులకు నష్ట పరిహారం అడుగుతుంటేవైయస్ఆర్‌సీపీపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. ఫోటోలకు పోజులు ఇవ్వడం తప్ప కూటమి నేతలు చేసింది ఏమీ లేదని విమర్శించారు. రూ. 500 కోట్ల విరాళాలు కూటమి ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. అబద్ధపు మాటలు, అబద్ధపు తీరు తప్ప ఏమీ చేయడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పోరాటమిది.. కూటమి ప్రభుత్వం పడిపోవడానికి ఇదే నాంది అని హెచ్చరించారు. వైయస్ఆర్‌సీపీ కోటి కాదు.. రూ. కోటి 50 లక్షలు ఖర్చు పెట్టిందని మంత్రి లోకేష్‌కు గుర్తు చేశారు. 50వేల కుటుంబాలను సరుకులు పంపిణీ చేశామని, మా లెక్కలు మేము ఇస్తాం. మీరు ఖర్చు పెట్టిన దానికి లెక్కలు ఇవ్వగలరా? అని నిలదీశారు.

వరదలను చూపెట్టి వందల కోట్లు వసూళ్లు చేశారు: వెల్లంపల్లి శ్రీనివాస్

ప్రజల ఆర్భాటాలు కోసమే చంద్రబాబు ప్రయత్నం చేశాడు

సంక్షోభంలో చంద్రబాబు అవకాశాలు వెతుక్కుంటాడు.. ఇప్పుడు అవినీతి చేస్తున్నారు

ఎంత ఖర్చు పెట్టారో మంత్రులు చెప్పలేకపోతున్నారు..ఆర్టీఏ అప్లయి చేసుకోమంటున్నారు

విజయవాడ ఇమేజీని డ్యామేజ్ చేసింది కూటమి ప్రభుత్వం

కుమ్మరి పాలెం, ఊర్మిళ నగర్, హౌసింగ్ బోర్డ్ ఏరియాలో ఒకరికి నష్ట పరిహారం అందలేదు

చెప్పిన మాట ప్రకారం వైఎస్ జగన్ కోటి కాదు.. కోటిన్నర ఖర్చు చేశారు

వైఎస్ జగన్‌ని చూసి కూటమి నేతలు సిగ్గు తెచ్చు కోవాలి

# వ్యాపార రంగంలో రతన్ టాటా వంటి వారు ఎంతో అరుదు

## ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన చంద్రబాబు

ముంబయి :ముంబయిలో రతన్ టాటా భౌతికకాయానికి ఏపీ సీఎం చంద్రబాబు పుష్పాంజలి ఘటించారు. తన కుమారుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్దకు విచ్చేసిన చంద్రబాబు... రతన్ టాటా భౌతికకాయానికి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ మహోన్నత వ్యాపారవేత్తతో తన సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. రతన్ టాటా ఒక అద్భుతమైన వ్యక్తి అని అభివర్ణించారు. ఆయనతో తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని వెల్లడించారు. ఆయన ఎల్లప్పుడూ దేశం గురించే మాట్లాడేవారని, తన చేతల ద్వారానూ ఆ విషయాన్ని నిరూపించుకున్నారని చంద్రబాబు వివరించారు. వ్యాపార రంగంలో రతన్ టాటా వంటి వారు అరుదుగా కనిపిస్తుంటారని పేర్కొన్నారు. ఓవైపు వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూనే, మరోవైపు తన జీవితాంతం సామాజిక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ప్రపంచ ముఖచిత్రంపై భారత్ కనిపించేలా చేశారని, ఓ పారిశ్రామికవేత్తగా ఆయనకు అమోఘమైన విజన్ ఉందని చంద్రబాబు తెలిపారు. 100 దేశాల్లో టాటా గ్రూపు విస్తరించిందంటే అందుకు రతన్ టాటా కార్యదీక్షే కారణమని అన్నారు. ఏ అంశంలో చూసినా ఏదో ఒక టాటా సంస్థ కనిపిస్తుందని, రతన్ టాటా గొప్పదనం గురించి వివరించడానికి అదే నిదర్శనమని పేర్కొన్నారు. డబ్బు సంపాదించడమే పరమావధిగా పెట్టుకోకుండా, నైతిక బాధ్యతగా ఆ డబ్బును ప్రజల కోసం ఖర్చు చేయడం రతన్ టాటా మంచి మనసును చాటుతుందని వివరించారు.

తిరుపతిలో క్యాన్సర్ ఆసుపత్రి ప్రారంభించాలని కోరితే, వెంటనే ఆ పని చేశారని చంద్రబాబు వెల్లడించారు. హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి కూడా ఆర్థికసాయం చేశారని తెలిపారు.



రతన్ టాటా భావజాలం ఎప్పటికీ నిలిచి ఉంటుందని అన్నారు. యావత్ పారిశ్రామిక రంగాన్ని ఒక వ్యక్తి ఎలా మార్చివేశాడన్న దానికి రతన్ టాటానే ఉదాహరణ అని కీర్తించారు. అటువంటి మహనీయుడైన రతన్ టాటా మరణం తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఘనతర వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు.

గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా (86) ముంబైలో బుధవారం తుదిశ్వాస విడిచారు.

రెండు రోజుల కిందట ముంబైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయనకు ఐసీయూలో ఉంచి చికిత్స అందించారు. వైద్యుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఆయన కన్నుమూశారు. ఆయన మరణంపై ప్రముఖులు సంతాపం తెలిపారు. టాటా సన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ఆయన మరణంపై భావోద్వేగ లేఖ రాశారు. 1937 డిసెంబర్ 28న రతన్ టాటా.. నావల్ టాటా- సోనీ టాటా దంపతులకు జన్మించారు. 1991లో టాటా గ్రూపు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి రతన్ టాటా సంస్థను ఎన్నో రెట్లు అభివృద్ధి చేశారు. 2 దశాబ్దాల అనంతరం 2012లో టాటా గ్రూప్ ఛైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకొన్నారు. 1996లో టెలికమ్యూనికేషన్స్ కోసం టాటా టెలీ సర్వీసెస్‌ని స్థాపించగా, 2004లో ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS)గా రూపాంతరం చెందింది. 2016 అక్టోబర్ నుంచి 6 నెలల పాటు టాటా గ్రూప్‌నకు తాత్కాలిక ఛైర్మన్‌గా వ్యవహరించారు. దేశంలో మూడో అత్యున్నత పురస్కారం పద్మభూషణ్‌ను 2000లో అందుకున్నారు. భారత రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ 2008లో ఇచ్చి కేంద్ర ప్రభుత్వం ఆయనను సత్కరించింది. మహారాష్ట్ర, అస్సాం ప్రభుత్వాల నుంచి పురస్కారాలు అందుకున్నారు.



## రతన్ టాటాకు ఎపి క్యాబినెట్ నివాళి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
దిగ్గజ వ్యాపార వేత్త రతన్ టాటా మృతికి ఎపి క్యాబినెట్ సంతాపం తెలిపింది. రతన్ టాటా దేశానికి చేసిన సేవలను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు. విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్ ను సృష్టించారని ముఖ్యమంత్రి కొనియాడారు. సంపదను సృష్టించడమే కాకుండా...ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా పద్మవిభూషన్ రతన్ టాటా ఎంతో కృషి చేశారని అన్నారు.రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీరనిలోటని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రతన్ టాటా మృతికి సంతాపంగా క్యాబినెట్ రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించింది. రతన్ టాటా చిత్ర పటానికి పూలు వేసి ముఖ్యమంత్రి, మంత్రులు నివాళులు అర్పించారు. అనంతరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముంబై బయలుదేరి వెళ్లారు.

## ప్రతి తరానికి ఆదర్శప్రాయుడు రతన్ టాటా: పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి –
పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని జనసేనాని అన్నారు. దాతృత్వంతో పాటు దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా పవన్ ప్రశంసించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సంతాపం తెలియజేస్తూ పోస్టు పెట్టారు."ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ ఛైర్మన్, పద్మ విభూషణ్ శ్రీ రతన్ నోవల్ టాటా గారి మరణం భారతదేశానికి తీరని లోటు. ఆయన భారత పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆదర్శంగా నిలిచారు. రతన్ టాటా నేతృత్వంలో ఉప్పు నుండి మొదలుకొని విమానయాన రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు.ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతీ తరానికి ఆదర్శ ప్రాయంగా నిలచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నాను" అని జనసేనాని తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# విలువలు, విశ్వసనీయతే మనకు శ్రీరామరక్ష

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:
మన వ్యక్తిత్వం. విలువలు, విశ్వసనీయతే మనకు శ్రీరామ రక్ష. మన వ్యక్తిత్వమే మనల్ని ముందుకు నడిస్తుందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.రేపల్లె నియోజకవర్గంలో అనుకోని పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కష్టాలు ఎప్పుడూ శాశ్వతంగా ఉండవు. చీకటి తర్వాత వెలుగు తప్పకుండా వస్తుంది, ఇది సృష్టి సహజం. ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో రేపల్లె నియోజకవర్గ స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

5ఏళ్లు గర్వంగా తలెత్తుకునేలా:

2019 నుంచి 2024 వరకు మనం గర్వంగా తలెత్తుకునేలా పరిపాలన చేశాం. నేను వైయస్ఆర్‌సీపీ కార్యకర్తను అని ప్రతి కార్యకర్త, ప్రతి ఇంటికి వెళ్లి గర్వంగా చెప్పుకునేలా మన పాలన సాగింది. అన్ని పనులు మనం ప్రజలకు చేశాం. మ్యానిఫెస్టో అనేది చెత్తబుట్టలో వేయదగింది కాదని, అది అత్యంత పవిత్రమైనదని ప్రపంచానికి తొలిసారిగా మన పార్టీ మాత్రమే చెప్పింది. ప్రజలకు ఇచ్చిన మాటలను ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పబోమని వాటిని నెరవేరుస్తూ అడుగులు వేశాం. మొట్టమొదటి బడ్జెట్‌లోనే సంక్షేమ క్యాలెండర్ ప్రకటించాం. ప్రతి నెలా క్రమం తప్పకుండా బటన్ నొక్కి పారదర్శకంగా పథకాలన్నీ అమలు చేశాం. మన ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరింది. మనకు వేటు వేశాడా, లేదా, అన్నది మాత్రమే కాదు. కులం, మతం కూడా చూడకుండా పథకాలు డోర్ డెలివరీ చేసి అండగా నిలబడ్డ ప్రభుత్వం మనది. అలాంటి ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడూ లేదు.

పథకాలు అమలు చేయకుండా ఉండేందుకు చాలా కారణాలు చూపొచ్చు. కానీ, మనం ఆ పని చేయలేదు. మన హయాంలో కోవిడ్ వంటి సంక్షోభం ఎదుర్కొన్నాం. అయినా ఏ పథకాన్ని ఆపలేదు. పైగా, అంతకు ముందు చంద్రబాబు చేసిన అప్పుల భారం కూడా మన మీద పడింది. ఆ అప్పుల భారాన్ని కూడా మనం మోశాం. చాలా బకాయిలు పెట్టి పోయారు. దాదాపు రూ.20 వేల కోట్ల కరెంటు బిల్లులు వదిలిపెట్టి వెళ్లారు. మనం అధికారంలో ఉన్నప్పుడు రెండేళ్ల పాటు కోవిడ్‌తో యుద్ధం చేశాం. ఈ సమయంలో అనూహ్యంగా రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గి, మరోవైపు ఖర్చు విపరీతంగా పెరిగింది. అయినా ఏరోజూ సాకులు చూపకుండా పథకాలు అమలు చేశాం. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతి ఒక్కటీ అమలు చేయాల్సిన ధర్మం మన మీద ఉందని భావించి అన్నీ చేశాం. పూర్తి పారదర్శకంగా పథకాలు అమలు చేసి, బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లో నగదు జమ చేశాం. తొలిసారిగా డెలివరీ మెకానిజంలో లంచాలు లేకుండా, కేవలం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే ఇవ్వొచ్చు అని రుజువు చేసి చూపాం.

కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు:

మరోవైపు విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం. స్కూళ్లలో ఎప్పుడూ చూడని మార్పులు చేశాం. ఆరో తరగతి నుంచి డిజిటల్ బోధన, ఇంగ్లిషు మీడియం, నాడు–నేడుతో స్కూళ్ల మార్పులు, సీబీఎస్ఈ సిలబస్, టోఫెల్ క్లాసులు, ఎనిమిదో తరగతికి వచ్చేసరికి పిల్లల చేతుల్లో ట్యాబులు పెడుతూ ఎప్పుడూ చూడని మార్పులు తీసుకు వచ్చింది కూడా మన ప్రభుత్వమే. వైద్య రంగంలోనూ ఎప్పుడూ చూడని మార్పులు తీసుకొచ్చాం. మనం అధికారంలోకి రాక ముందు కేవలం వేయి చికిత్సలకు మాత్రమే పరిమితమైన ఆరోగ్యశ్రీని 3350 ప్రొసీజర్లకు పెంచాం. ఏకంగా పేదలకు రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీని పరిధిని పెంచాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఆరోగ్య ఆసరా కూడా తీసుకు వచ్చాం. ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తూ నాడు–నేడు తీసుకొచ్చాం. గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్లే ఉండరు అన్న పరిస్థితి నుంచి ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చూశాం. జీఎంపీ ప్రమాణాలున్న మందులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇచ్చాం. కొత్తగా 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. మన గ్రామంలోనే వైద్యం కోసం వైయస్ఆర్ విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు చేశాం. అక్కడే 105 రకాల మందులు, 14 రకాల టెస్టులు చేసే విధంగా ఆరోగ్య సురక్ష అందుబాటులోకి తెచ్చాం. వ్యవసాయ రంగంలోనూ గణనీయమైన మార్పులు తీసుకుని వచ్చాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉచిత పంటల బీమా కేవలం వైయస్సార్సీపీ ప్రభుత్వంలోనే అమలైంది. రైతులకు పెట్టుబడి భరోసా ఇచ్చింది, పక్కాగా అమలు చేసింది మన ప్రభుత్వం మాత్రమే. మొదటిసారిగా ఇ–క్రాపింగ్, ఆర్బీకేలు, ఉచిత పంటల బీమా, తొలిసారిగా రైతులకు దళారీ వ్యవస్థ లేకుండా పంటలు కొనుగోలు చేసే కార్యక్రమం కూడా వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలోనే జరిగింది.

అక్కచెల్లెమ్మల రక్షణ కోసం దిశ యాప్‌ను అందుబాటులోకి తెచ్చాం.

ప్రజాభూమి
అనంతపురము/తిరుపతి

## ఐ అండ్ పీ ఆర్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ పూజ



ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

దసరా ఉత్సవాల సందర్భంగా విజయ దశమి పండుగ ముందు నిర్వహించే ఆయుధ పూజ కార్యక్రమాన్ని నగరంలోని గుల్జార్ పేటలో రైతు బజార్ వద్దనున్న ఐ అండ్ పీ ఆర్ (సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయుధ పూజ సందర్భంగా వాహనాలను శుభ్రం చేసి ఐ అండ్ పీ ఆర్ డిఐపీఆర్ఓ పి.గురుస్వామి శెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపీఆర్ఓ పి.గురుస్వామి శెట్టి మాట్లాడుతూ, కార్యాలయ సిబ్బందికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ పి.రమేష్ బాబు, పీఆర్ఓ వి.సూర్యనారాయణరెడ్డి, ఏపీఆర్ఓ బి.హరినాథ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ వై.ప్రభావతి, జూనియర్ అసిస్టెంట్ చాంద్ భాష, టైపిస్టు దుర్గా సుహాసిని, దామోదర్ రెడ్డి, ఆఫీస్ సబార్డినేట్లు కోటప్ప, అమ్మనమ్మ, రాజారావు, నజీర్, డ్రైవర్లు భాస్కర్, కాశిం, తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి

### - జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు
### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



చెడుపై మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి పండుగ అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. అన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్కరి కుటుంబానికి విజయాలు వరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ విజయదశమి పండుగ శుభాకాంక్షలను మంత్రి తెలియజేశారు. దసరా హిందువులకు ముఖ్యమైన పండుగని, ఆశ్వియుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులతో కలిసి పదవ రోజు విజయ దశమి కలసి దసరా పండుగ జరుపుకుంటారని, ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే పండుగ అన్నారు. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారని, శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చిందన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్క కుటుంబాలకు ఉండాలని, అందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

## రిజిస్ట్రేషన్, అనుసంధాన శాఖలు భూమికి సంబంధించిన మార్కెట్ వేల్యూ రివిజన్ పై జాయింట్ గా తనిఖీలు నిర్వహించాలి

### - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




ప్రజాభూమి, అనంతపురము

రిజిస్ట్రేషన్, అనుసంధాన శాఖలు భూమికి సంబంధించిన మార్కెట్ వేల్యూ రివిజన్ పై జాయింట్ గా తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ల్యాండ్ మార్కెట్ వేల్యూ రివిజన్ పై వివిధ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారులు సమన్వయం చేసుకుని పని చేసి సైంటిఫిక్ గా భూమికి సంబంధించిన మార్కెట్ వేల్యూ రివిజన్ చేయాలన్నారు. మార్కెట్ విలువ ప్రతిపాదనలపై క్షేత్రస్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖ, అనుసంధాన శాఖలు జాయింట్ గా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్టర్ భార్గవ్, ఆర్డీఓ వసంతబాబు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, జడ్పీ సీఈవో వెంకట సుబ్బయ్య, సర్వే ఏడి రూప్ల నాయక్, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్ లు, సబ్ రిజిస్టర్ లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి త్రిచక్ర వాహనం అందజేత

ప్రజాభూమి, అనంతపురము

దివ్యాంగులు స్వశక్తితో సమాజంలో ముందుకు సాగేలా వారికి చేయూత నివ్వాలని వృద్ధులు, వికలాంగులు, హిజ్రాల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ యస్.అబ్దుల్ రసూల్ పిలుపునిచ్చారు. ఎన్కేసీ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా వికలాంగులు, హిజ్రాల సంక్షేమ శాఖ కార్యాలయంలో పేద దివ్యాంగుడు బాషాకు త్రిచక్ర వాహనాన్ని ఏడీ అందజేశారు. ఈ సందర్భంగా ఏడీ యస్.అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటూ, స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడిన దివ్యాంగులు, అనాథ వృద్ధులు, హిజ్రాల సంక్షేమం కోసం కృషిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్కేసీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి కమల్నాథ్ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మహాబోధి కృష్ణమూర్తి, ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ అధ్యక్షులు కె.పి.రాజు, కళాకారుడు, పాత్రికేయులు తోట నాగరాజు, కె.అనిల్ కుమార్ రెడ్డి, షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ తరిమెల రాజు, శంకర్ రెడ్డి, సుధాకర్, రమేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చిన్న మస్తా దేవి అమ్మగా భక్తులకు కటాక్షం



ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద స్వామి వారి ఆశీస్సులతో శ్రీ మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధిస్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ దశమహావిద్యా దివ్యోత్సవములు ఘనంగా జరుగుచున్నాయి. గురువారం ఎనిమిదవ రోజుఉదయంశ్రీ చిన్న మస్తా దేవి అలంకరణలో అమ్మవారిని ప్రాతఃకాలం సుప్రభాతంతో మేల్కొల్పి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకము, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు , హోమం నిర్వహించారు. అనంతరం మాతాజీ ఆశీస్సులతోస్త్రీ మూర్తులకు సువాసినీ పూజ, పాద పూజ చేశారు. జగత్తును పరిపాలించే అలంకరణలో శ్రీ మరకత కాళీ దేవి శ్రీ చిన్నమస్తాదేవిగా భక్తులను కటాక్షించారు.ఆలయానికి విశేష సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారుభక్తులందరికీ మాతాజీ వారి దర్శనము, ఆశీస్సులు మంత్రోపదేశములు అందించారు.సాయంత్రం శ్రీ మాతాజీ వారి కరకమలములచే శ్రీ చిన్న మస్తా దేవి అవతారమునకు విశిష్ట పూజలు చేసి, దర్బారు సేవ చేశారు. సాంస్కృతిక కళాకారులు గాన కచేరి చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## శ్రీ దుర్గాదేవి అవతారంలో ఏకవీర దేవి దర్శనం

ప్రజాభూమి, రామచంద్రపురం

దేవీ నవరాత్రులలో మూలా నక్షత్ర ప్రయుక్త మహాపర్వదినమును పురస్కరించుకొని గురువారం ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలం సూరవారి పల్లి గ్రామంలో వెలసి ఉన్న సురభి గో సంరక్షణశాలలో శ్రీ దుర్గా దేవి అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించబడినది. పూజలోని ప్రతి ఉపచారము యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. అమ్మవారికి నివేదన ప్రసాదం భక్తులందరికీ పంచిపెట్టారు. అనంతరం అంగరంగ వైభవంగా అమ్మవారు గోశాల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశారు. తదుపరి భక్తులచే దర్బార్ సేవ, కుంకుమ అర్చనలు జరిగాయి. భక్తి పాటలు కచేరి జరిగింది చివరగా భక్తులకి తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించారు.



## సూర్యునిపై..అనంత తేజోమయుడు..!

### -చంద్రునిపై ఆరోగ్య ప్రధాత చల్లని దీవెనలు



ప్రజాభూమి, తిరుపతి రూరల్

తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారు అనంత తేజోమయుడుగా సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. బ్రహ్మోత్సవాలలో ప్రతిష్టాత్మకమైన సూర్య ప్రభ వాహన విశిష్టతను ఇప్పుడు తెలుసుకుందాం. సప్తమి – సూర్యప్రభ వాహనం హిందూ సంప్రదాయం ప్రకారం సప్తమి తిథి సూర్య భగవానుని ఆరాధనకు శ్రేష్టమైనది. అక్టోబర్ 10 వ తేదీ గురువారం సూర్యోదయ సమయాన ఆశ్వయుజ సప్తమి తిథి ఉన్నందున శ్రీనివాసునికి సూర్య ప్రభ వాహన సేవ జరుగుతుంది. శ్రీనివాసుడే సూర్యనారాయణుడువజ్ర కవచం ధరించి ఉదయ భానుని కిరణాలు ప్రసరిస్తుండగా గ్రామంలో ఊరేగుతూ సూర్య మండలం మధ్యనున్న నారాయణమూర్తిని నేనే అని భక్తులకు ప్రభోదించడమే ఈ వాహనసేవ పరమార్థం.



### చంద్రునిపై.. చల్లనయ్య..

శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఏడవ రోజు గురువారం రాత్రి శ్రీనివాసుడు చంద్ర ప్రభ వాహనంపై ఊరేగుతూ తన చల్లని దీవెనలను భక్తులకు అందించారు. చంద్రప్రభ వాహన సేవ విశిష్టతను కూడా తెలుసుకుందాం. వాహన సేవల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు వెన్నంటి నడిచారు.

### సూర్య,చంద్రులే నేత్రాలుగా..

బ్రహ్మోత్సవాలలో ఏడోరోజు శ్రీనివాసుడు ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి చంద్రప్రభ వాహనంపై ఊరేగడం ద్వారా సూర్యచంద్రులు శ్రీవారికి రెండు నేత్రాల వంటి వారని నిరూపించడమే ఈ అవతారం యొక్క పరమార్థమని శాస్త్రం చెబుతోంది.

### మనశ్శాంతి రోగ నాశనం

హిందూ సంస్కృతి ప్రకారం చంద్రుడు మనఃకారకుడు. ఔషధాలను తేజోవంతం చేసే శక్తి కలవాడు. అందుకే చంద్రప్రభ వాహనంపై ఊరేగుతున్న స్వామివారిని దర్శించుకుంటే మానసిక ప్రశాంతత కలుగుతుంది. సమస్త ఔషధీ తత్వంతో రోగ నాశనం జరుగుతుంది. అంతేకాదు చంద్రప్రభ వాహనంపై ఊరేగే స్వామి దర్శనంతో సకల పాపాలు తొలగి, సమస్త సంపదలు సమకూరుతాయని భక్తుల విశ్వాసం.

## రాష్ట్ర కుస్తీ పోటీలలో రనర్స్ గా నిలిచిన వర్షిత అభినందించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, రేణిగుంట

కుస్తీ పోటీలలో పథకాల సాధించిన బాలబాలికను కలెక్టర్ వెంకటేశ్వర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతి స్థాయిలో పతాకాలు సాధించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు కృష్ణాజిల్లాలో నిర్వహించిన 68వ రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో విజేతలను కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్లో బాల బాలికలకు కలెక్టర్ అభినందించారు. వారికి జ్ఞాపికలు పథకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాక్రీడాభివృద్ధి అధికారి సయ్యద్ సాహిబ్, డీఈవో శేఖర్, కోచ్ ఉదయ్ డిఎస్ఏ కోర్సులు సుమతి వినోద్ మహజీజీ ప్రేమ్ నాథ్ పాల్గొన్నారు



## 14 నుంచి 'పల్లె పండుగ'



ప్రజాభూమి, తిరుపతి టౌన్

పల్లె పండుగ.. పంచాయతీ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలలో నిర్వహించే పల్లె పండుగ– పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, సంబంధిత శాఖల అధికారులు హాజరైనారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ పల్లెపండుగ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని తెలిపారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,325 పంచాయతీల్లో ఒకే రోజున గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేయించిన పనులకు కలెక్టర్లే పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగిందని, అన్ని పనులు 14 నుంచి వారం రోజుల వ్యవధిలో శంకుస్థాపనలు చేయించి, సంక్రాంతి పండుగ లోగా పనులు అన్ని పూర్తి చేయించాలని కలెక్టర్లును ఆదేశించారు. ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ నిధులు రూ.2500 కోట్లతో దాదాపు 20వేల పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లెపండగ పంచాయతీ వారోత్సవాలకు పూర్తి సిద్ధంగా ఉన్నామని, భూమిపూజ చేయాల్సిన అన్ని పనులను గుర్తించామని తెలిపారు. ప్రజాప్రతినిధులకు అందరికీ ప్రభుత్వం ద్వారా స్వాగతించి వారి షెడ్యూల్ని తీసుకోవడం షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీలకు సంబంధించిన సమాచార బోర్డులను పెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి పంచాయతీలో ప్రభుత్వ భవనాల కాంపౌండ్ వాల్స్, స్మశాన వాటికలు, నాలెడ్జ్ బోర్డ్స్, సిసి రోడ్లు, బిటి రోడ్లు గుర్తించిన పనులకు రూ.74కోట్లు మంజూరు చేస్తామని ఇంకా 25 కోట్లు మంజూరు చేయవలసి ఉందని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి తెలిపారు. తిరుపతి జిల్లాలో ఉపాధి హామీ పనులలో భాగంగా వ్యక్తిగత పనులను కల్పించడం జరుగుతుందని, జిల్లాలో ఫారంపాండ్స్ పనులు ఇప్పటికే టార్గెట్ పూర్తిచేసామని తెలిపారు. ప్రతి పంచాయతీ కవర్ చేసుకొనే ఉద్దేశంతో అనిమల్ షెల్టర్స్ 2,3 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక, సిమెంట్ అందుబాటులో ఉందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ పెంచల్ కిషోర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, పంచాయతీ అధికారిణి సుశీల దేవి, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఎస్ఈలు, జడ్పీ డిప్యూటీ సీఈఓ, అధికారులు పాల్గొన్నారు.

## సెంటర్ లో వైన్ షాప్ ను ఊరి చివరకు మార్చండి



ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండల కేంద్రంలోని నడి బొడ్డులో ఉన్న వైన్ షాప్ ను తక్షణమే ఊరి చివరకు మార్చాలని, స్థానిక వడ్డీగూడెం సర్పంచ్ సోడి నర్సమ్మ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం వైసిపి నాయకులు చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద జరుగుతున్న ప్రజా దర్బారులో ఇబ్బంది కరంగా ఉన్న ఈ వైన్ షాప్ ను సెంటర్ నుంచి మార్చాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వాటు మాట్లాడుతూ విఆర్ పురం ఊరి సెంటర్లో వైన్ షాప్ ఉండడం వలన రాత్రి 10 గంటల ప్రాంతములో అక్కడ చదువుకునే విద్యార్థులు, విద్యార్థినిలు చాలా ఇబంది పడుచున్నారు. ప్రధాన కూడలిలో వైన్ షాప్ ఉండటం వల్ల అటుగా వెళ్లే మహిళలకు చాలా ఇబ్బంది కారణంగా ఉన్నదని, అక్కడ నుండి ఊరు చివర్లో వైన్ షాప్ పెడితే బాగుంటుందని, వారు తెలిపారు. ఈ సమస్యను ఐటీడీఏ ఏపీవో కు ప్రజా దర్బారులో దరఖాస్తు ఇవ్వగా, స్పందించిన ఏపీవో సంబంధిత అధికారులకు తెలియచేసి మార్చడం జరుగుతుందనీ అన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చినమ్మటపల్లి సర్పంచ్ పిట్టా. రామారావు, సుమన్, కడుపు. పోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి బోణాలు సమర్పణ



ప్రజాభూమి,టి.నరసాపురం.

కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బోణాలు సమర్పించి మహా నైవేద్యం కార్యక్రమాన్ని నిర్వహించారు పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారి పూజలో పాల్గొన్నారు ఉత్సవాలలో 9వ రోజు మహిషాసుర మర్దిని అవతారం విజయదశమి రోజు రాజరాజేశ్వరి అవతారం లో అమ్మవారిని అలంకరించనున్నారు శనివారం విజయదశమి రోజు ప్రత్యేక పూజలు సాయంత్రం నుండి సెమీ పూజ మూల మంత్ర హెూమంతో పూజలు సమాప్తం అవుతాయి అనంతరం ఆదివారం అమ్మవారి ఊరేగింపు సోమవారం అఖండ అన్న సమారాధనతో శరన్నవరాత్రి మహెూత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ తెలిపారు

## భక్తిశ్రద్ధలతో దుర్గాష్టమి



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

దుర్గాష్టమి పర్వదినాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానికత శక్తిపీఠంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా అమ్మవారు దుర్గాష్టమి పర్వదినాన శ్రీదుర్గమ్మ తల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు ఉడతా ఉమామహేశ్వరరావు అర్చకత్వంలో కరాటం రాజగోపాల్ బాబు, గీత దంపతులు అమ్మవారికి నూతన వస్త్ర బహుకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయం, సాయంత్రం కుంకుమ పూజలు నిర్వహించి, లలితా సహస్రనామ పారాయణ, ఆధ్యాత్మిక గీతాలాపనలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## శ్రీ మహా దుర్గా దేవి అవతారంలో పూజలందుకున్న అమ్మవారు





ప్రజాభూమి, వేలేరుపాడు

దేవీ నవరాత్రుల్లో ఎనిమిదో రోజు అమ్మవారు శ్రీ మహా దుర్గాదేవి అవతారంలో పూజలు అందుకున్నారు. ఈ విధంగా మండల కేంద్రమైన వెలేరుపాడుతో సహా పలు గ్రామాలలో కొలువుదీరిన అమ్మవార్లకు పురోహితులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల్లోని భక్త జనులంతా విరివిగా పాల్గొని పూజా కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు భక్త కమిటీలు ఏర్పాటుచేసిన ఫలహారాలను స్వీకరించటం జరిగింది.

**వేలేరుపాడు లో భారీ అన్నదానం**

మండల కేంద్రమైన వేలేరుపాడు లో అమ్మవారి సన్నిధానంలో దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా భక్త కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు విరివిగా పాల్గొన్నారు.

## దుర్గాష్టమి సందర్భంగా గ్రామదేవత గంగానమ్మకు సారె సమర్పణ.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.

దుర్గాష్టమి పర్వదినం సందర్భంగా గ్రామ దేవత శ్రీ గంగానమ్మ తల్లికి గ్రామస్తులు సారెను సమర్పించారు. స్థానిక గంగానమ్మ ఆలయం వద్ద దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారి శ్రీ దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చక బృందం అనిపెద్ది రామకృష్ణ శర్మ, సందీప్ శర్మ, రంగనాథ శర్మ అర్చకత్వంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కలగర విఘ్నేశ్వర రావు, శేషారత్నం దంపతులు అమ్మవారికి నూతన వస్త్ర బహూకరణ, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. గ్రామ దేవత గంగానమ్మ పుట్టింటి వారైన దండా బత్తుల కుటుంబాల వారి, అత్తింటివారైన కరాటం కుటుంబాల వారి ఆధ్వర్యంలో గ్రామస్తులు అమ్మవారికి భారీ ఎత్తున సారెను సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద విస్తరణతో పాటు, అమ్మవారికి సమర్పించిన సారెను కూడా ప్రసాదంగా భక్తులకు అందించారు. ఈ కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు .



## జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకునేలా....ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన డాక్టర్ తెల్లం గంగాధరరావు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం:

తాను పుట్టి, పెరిగిన తన ఊరి ప్రజలకు ఏదైనా మేలు చేయాలనే సత్సంకల్పంతో ఆ వైద్యాధికారి ఒక మంచి కార్యానికి శ్రీకారం చుట్టారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల ప్రభుత్వాసుపత్రిలో ప్రధాన వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ తెల్లం గంగాధరరావు బుట్టాయగూడెం మండలంలోని అచ్చియ్యపాలెం నివాసి. తాను పుట్టిన గ్రామం పై మమకారంతో డాక్టర్ గంగాధర రావు అచ్చియ్యపాలెంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి, అందరి మన్ననలు అందుకున్నారు. తన ఊరి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా వుండాలని తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుంజం వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేష్ ప్రధాన ప్రసంగం చేస్తూ, తనూరి ప్రజల ప్రజారోగ్యమే ప్రధాన ధ్యేయంగా ఎంతో ఉన్నతాశయంతో, అంకితభావంతో ముందుకొచ్చి వైద్య శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ గంగాధర్ ను అభినందించారు.

### ఆమెన్ ట్రస్ట్ సహకారంతోనే వైద్య ఆరోగ్యశిబిరాలు.. డాక్టర్ గంగాధర్






తాను వైద్యునిగా పనిచేస్తున్న నల్లజర్ల ప్రాంతంలో అనేక వైద్య ఆరోగ్య శిభిరాలను నిర్వహించడంలో నిరంతరం ఎంతో సహకారాన్ని అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ ఆమెన్ ట్రస్ట్ వారి సహకారంతోనే తన సొంతూరు అచ్చయ్యపాలెంలో వైద్య శిభిరాన్ని నిర్వహించడం జరిగిందని డాక్టర్ గంగాధర్ అన్నారు. ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కరెడ్డి ఇవాంజలిన్ అశోక్ ను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకించి అభినందించారు. ఇవాంజలిన్ అశోక్ మాట్లాడుతూ, డాక్టర్ గంగాధర్ ఉన్నత సేవలకు తాము నిరంతరం సాయమందిస్తామని ప్రకటించారు. శిబిరంలో 167 మందికి వైద్య సేవలు అందించారు. క్యాంపును ఐ.టి.డి.ఏ కె.ఆర్.పురం ఏ.ఎం.ఓ కొవ్వాసు సిరమయ్య సందర్శించి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ దీపాంజలి తో పాటు పలు ప్రాంతాలకు చెందిన వైద్య ఆరోగ్య ఉద్యోగులు కొక్కిరపాటి సుబ్బారావు, టి.పోశమ్మ, తామా మంగతా యారు, డి.పద్మశ్రీ, కె.దివ్య, కె.దుర్గమ్మ, కె.సామ్రాజ్యం, టి.గంగాదేవి, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్, తదితరులు పాల్గొని సేవలు అందించారు.

## రతన్ టాటా మృతి భారతావనికి తీరని లోటు..

### - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి..



ప్రజాభూమి, ఏలూరు

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గురువారం శ్రద్ధాంజలి ఘటించారు.. కార్యాలయ సిబ్బంది రతన్ టాటా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.పద్మ విభూషణ్, 'టాటా సన్స్' చైర్మన్ రతన్ నావల్ టాటా నిష్క్రమణ యావత్ భారత జాతికి తీరని లోటని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఢిల్లీ నుంచి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు..రతన్ టాటా అత్యంత ప్రభావశీలుడైన పారిశ్రామికవేత్తని, నిరాడంబరం, నిబద్ధత, నిజాయితీ, విలువలకు కట్టుబడిన మహెూన్నతమైన వ్యక్తి అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొనియాడారు. .దాతృత్వంలోనూ తనదైన ముద్ర వేసుకున్న రతన్ టాటా భారతావని ముద్దుబిడ్డగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.. ప్రపంచవ్యాప్తంగా వంద దేశాల్లో పరిశ్రమలు స్థాపించి.. వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేసి, విజయవంతంగా నడిపించిన అనితర సాధ్యుడు రతన్ టాటా అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కీర్తించారు..ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రతన్ టాటా ఆదర్శంగా నిలిచారని, పారిశ్రామిక దిగ్గజం తిరిగి రాని లోకాలకు చేరుకోవడంతో తనను కలిచి వేసిందన్నారు.. రతన్ టాటా సంతాపం తెలిపేకార్యక్రమంలో ఎంపీ కార్యాలయం సిబ్బంది, భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, కూటమి నాయకులు నందిగం సీతారామతిలక్, జేష్ఠ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు .

## చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, ఇతర రహదారులు బాగు చేయించండి



ప్రజాభూమి,చింతలపూడి.

ప్రజలతో ఎమ్మెల్యే కార్యక్రమంలో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గారికి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని టీ నర్సాపురం రోడ్డు మరియు రేచర్ల ,జీలకర్రగూడెం, లింగపాలెం, రాఘవాపురం తదితర ప్రధాన రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం నాడు చింతలపూడి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజలతో ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ గారికి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతలపూడి టి నర్సాపురం ప్రధాన రహదారి నరకప్రాయంగా తయారైందన్నారు. ఈ రోడ్డులో ప్రయాణించాలంటే వాహనదారులు భయపడుతున్నారని, ఈ రూట్లో బస్సులు నడపాలంటే ఆర్టీసీ డ్రైవర్లు కూడా వెనుకంజ వేస్తున్నారన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే టిప్పర్ల రాకపోకలతో రోడ్డు మరింత అధ్వానంగా తయారయ్యిందన్నారు. ఈ రోడ్డులో చిన్న కార్లు ప్రయాణం గుంతలలో ఎటు వెళ్ళాలో డ్రైవింగ్ చేసేవారికి అర్థం కాక ప్రయాణాలు రద్దు చేసుకుంటున్నారన్నారు ఇక రేచర్ల, జీలకర్రగూడెం, లింగపాలెం, రాఘవాపురం రోడ్లు కూడా పెద్దపెద్ద గుంతలతో భయానకంగా తయారయ్యాయి అన్నారు. అదేవిధంగా టీ నర్సాపురం రోడ్డులో గుర్రాజు కుంట వద్ద చెత్త డంపింగ్ నిలిపేయాలని, ఉన్న చెత్తను పక్కకు నెట్టించాలని, చెత్త వేయకుండా చెరువు వద్ద ప్రహరీ గోడ కానీ ఫెన్సింగ్ గాని వేయాలని కోరారు. చింతలపూడి తహశీల్దార్ డియల్ ప్రమద్వర, ఆర్ అండ్ బి అధికారి సుందరం ఇతర ఉన్నత అధికారుల దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ డి హెర్షాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వసతులతో ఆధునిక కబేళా

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### - జనరేటర్... ఆధునిక కబేళా ప్రారంభం



ప్రజాభూమి, రాజమహేంద్రవరం,

రాజకీయాలకు అతీతంగా వ్యాపారస్తులు తమ వ్యాపార అభివృద్ధిని పెంచుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆవ రోడ్డులోని మేకల, గొర్రెలు కబేళాను(ఆధునిక జంతువధ శాల) సిటీ శాసనసభ్యులు, స్థానిక నాయకులు అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు10 లక్షల రూపాయలతో ఆధునికరించిన మేకల మరియు గొర్రెలు కబేళా (ఆధునిక జంతువధ శాల)ను, భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం రూ. 5 లక్షలతో ఏర్పాటు చేసిన జనరేటర్, రూ.3 లక్షల నిర్మించిన స్లాట్స్ కటింగ్ మిషన్ ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజకీయాలకు, వ్యాపారాలకు ముడి పెట్టవద్దని, వ్యాపారస్తులు తమ వ్యాపారాభివృద్ధిని పెంచుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో ఆదిరెడ్డి అప్పారావు కబేళా ఆధునీకరణకు నిధులు మంజూరుకు కృషి చేశారన్నారు. నగర పాలక సంస్థ కబేళా ఆధునికరణకు నగరపాలక సంస్థ ముగ్గురు సభ్యులకు కూడిన కమిటీని వేసిందన్నారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో స్లాట్ హౌస్ బాగా నడుస్తున్నాదో అక్కడకు వెళ్లి అక్కడ అమలు జరుగుతున్న ప్రక్రియను మున్సిపల్ కార్పొరేషన్ చెప్పడం ద్వారా ఇక్కడ స్లాట్ హౌస్ నిర్మాణం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం అక్కడ జరిగిన మటన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కటిక కమ్యూనిటీ సంఘం వారికి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ది రాజమండ్రి మటన్ మర్చంట్ అసోసియేషన్నూతన కార్యవర్గ గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సలాం, మటన్ మర్చంట్ కమిటీ ప్రెసిడెంటు యం డి అబ్దుల్ల, యాదవ సంఘం ప్రెసిడెంటు నక్క శేఖర్, వైస్ ప్రెసిడెంట్ సోహెల్, బిగ్ సి బాబు స్థానిక నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## బుట్టాయగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గంజి మధు



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

బుట్టాయిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గంజి మధు ఎన్నికయ్యారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికలలో గంజి మధు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని ఎన్నికల నిర్వహణ అధికారిగా పనిచేసిన విశాలాంధ్ర రిపోర్టర్ మద్రి రమేష్ తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన మజ్జు ప్రెస్ క్లబ్ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

## చొక్కనపల్లి గ్రామనికి రహదారి నిర్మాణం చేయాలి



ప్రజాభూమి, వి.ఆర్.పురం

శ్రీరామగిరి గ్రామం నుంచి చొక్కానపల్లి గ్రామం వరకు తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ప్రతి సంవత్సరం వరదలు వచ్చి రోడ్డు మొత్తం కొట్టుకుపోయి రాళ్లు తేలి నడవడానికి కూడా వీలు లేకుండా ఉందని, ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రోడ్డును మరమ్మత్తులు చేయాలని సిపిఎం నాయకులు పూనెం.సత్యనారాయణ సోయం.చిన్నబాబులు ప్రభుత్వాన్ని కోరారు. చొక్కనపల్లి గ్రామంలో ఉత్సాహభరితంగా సి.పి.యం శాఖ మహాసభ జరిగింది, ముందుగా పార్టీ జెండా ను పార్టీ సీనియర్ కామ్రేడ్ తోడం.గాలిదేవుడు ఎగురవేశారు. అనంతరం గ్రామంలో జనరల్ బాడి సమావేశం జరిపి మహాసభ ప్రారంభించడం జరిగింది. ఈ మహాసభలో పాల్గొన్న పార్టీ జిల్లా నాయకులు పూనెం. సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం.చినబాబులు మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో పోలవరం నిర్వాసితుల సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారని, భవిష్యత్ లో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహాసభలో ఆర్ %ఽ% ఆర్ ప్యాకేజీ కొరకు, పునరావాస కాలనీ లో అన్నీ సౌకర్యాలు కల్పించాలని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్ %ఽ% ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని, భూ నష్టపరిహారం ఇవ్వాలని, పెండింగ్ తునికాకు బోనస్ లు ఇవ్వాలని పలుతీర్మాణలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మహాసభలో మండల నాయకులు పులి.సంతోష్ కుమార్, పంకు.సత్తిబాబు, పోడియం.శ్రీరామ్మూర్తి, తొడం.రాజు, సోడి.మల్లయ్య, కమ్మచిచ్చు.సత్తిబాబు, నాళ్ళారపు. ప్రకాష్ రావు, సుబ్బారావు, గొంధి. దారయ్య, గుండిపూడి.లక్ష్మణ్ రావు, సున్నం సీతమ్మ, తోడం.చిన్న బూబమ్మ, పెట్ట ఏసుబాబు, సోడి.శ్రీను, అనీల్, వెంకటేష్, నాగేశ్వరరావు, అమరావతి వెంకమ్మ, తోడం.రవి, సున్నం బాలుపాల్గొన్నారు.

## అధిక బరువుతో కీళ్ళు అరుగుదల



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉంటే బరువు పెరుగుతారని దీంతో కీళ్లు త్వరగా అరిగిపోయే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ చల్లా భావ తేజ పేర్కొన్నారు. రమణయ్యపేట రాయుడుపాలెం ఏపీ ఎస్పీ మూడో బెటాలియన్ పోలీసు విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యాలయంలో భావశ్రీ ఆర్థోపెడిక్ అండ్ ఈ ఎన్ టి క్లినిక్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, శారీరక వ్యాయామం లోపించడంతో స్థూలకాయం ఏర్పడుతుందని అన్నారు. దీంతో నడవ లేని పరిస్థితి ఏర్పడటంతో పాటు అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతం, వందత్వం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. దీనిని అధిగమించడానికి ప్రతిరోజు సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, మానసికంగా ఉత్సాహంగా ఉండాలని డాక్టర్ భావతేజ తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంజు ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ డాక్టర్ చల్లా భావతేజ ను ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు డివి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు .

# పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ అవగాహన సదస్సు



ప్రజాభూమి, కాకినాడరూరల్

కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో రానున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఎన్డి ఏ కూటమి అభ్యర్థికి మద్దతుగా పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియ అవగాహన సదస్సు కార్యక్రమం కృషి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కూటమి నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేణులు జన సైనికులకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అక్టోబర్ 21- 2021 నాటికి (డిగ్రీ) పట్టా పొందిన (గ్రాడ్యుయేట్ ) ఆ గ్రామాల కూటమి పార్టీల అధ్యక్షులు బాధ్యత వహించి ఓటర్ నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ మంత్రి వర్యులు చిక్కాల రామచంద్రరావు, కాకినాడ రూరల్ టీడీపీ కో ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి గారి దంపతులు, వాసిరెడ్డి యేసుదాసు, నురుకుర్తి వేంకటేశ్వర రావు, బోళ్ల కృష్ణ మోహన్, బీజేపీ నాయకులు రంభాల వేంకటేశ్వర రావు, పితాని లీల, జనసేన పార్టీ కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు కరేడ్ల గోవింద్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి సిరంగు శ్రీనివాస్, టీడీపీ పార్టీ రూరల్ మండల అధ్యక్షులు రామదేవు సీతయ్య దొర, కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న, జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# యనమలతో ఎక్సైజ్ అధికారుల భేటీ

## మద్యం పాలసీ సమర్థవంతంగా అమలుకు ఆదేశం





ప్రజాభూమి తుని

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖపై ఉందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ చైతన్య మురళి, ఏసీ రేణుక, ఎఈఎస్ మౌళిక శాసన మండలి సభాపక్ష నేత యనమల రామకృష్ణుడు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య లను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ఆదాయాన్నికి గండి పడకుండా మద్యం పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## -సబ్ యూనిట్ అధికారి ఆనంద్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్న వాడే ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడప వచ్చని సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన మండలంలోని తిరుమలి గ్రామంలో మండల ఈ ఓ పి ఆర్ డి కె వి సూర్య నారాయణ, పంచాయతీ కార్యదర్శి కే ఉషారాణి, ఆరోగ్య సిబ్బంది అయినా ఎంపీహెచ్ఏ (ఎం) లు బి బి రాజేంద్రప్రసాద్, డి రాజు, ఏఎన్ఎం జి రావయమ్మ లతో మమేకమై ఇంటింటికి వెళ్లి ఆరోగ్య విద్యను బోధించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఉన్న డ్రైనేజీ లలో హాబేట్ అనే మందును దోమల లార్వా నిర్మూలనకు స్ప్రే గా పైరత్నం అనే మందును ఇంటి గదుల్లో స్ప్రే చేయించారు. ఆయన వెంట ఎం ఎల్ హెచ్ పి, ఆశాలు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దాబా హెూటల్స్, రెస్టారెంట్లను తనిఖీ చేసిన పోలీసులు...

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు, పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు పర్యవేక్షణలో జగ్గంపేట సిఐ వైర్ కే శ్రీనివాస్ సిబ్బందితో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న దాబా హెూటల్స్ అండ్ రెస్టారెంట్లను పరిశీలించారు.. దీనిలో భాగంగా బుధవారం రాత్రి జగ్గంపేట సర్కిల్ పరిధిలోని ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి రాజమండ్రి రోడ్డు వైపు నీలాద్రి రావు పేట నుంచి మురారి వరకు ఉన్న దాబా హెూటల్ లను, ఫ్యామిలీ రెస్టారెంట్లను, హర్యానా పంజాబీ, బీహార్ హెూటల్ లను తనిఖీ చేశారు.. హెూటల్స్ వద్ద ఉన్నటువంటి సీసీ కెమెరా మోనిటరింగ్ను పరిశీలించారు.. ఈ సందర్భంగా సీఐ వైఆర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ హెూటల్స్ యొక్క పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలను నిలుపుదల చేసేలా చూడాలని సూచించారు. జాతీయ రహదారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నిలపరాదని తెలియజేశారు.. హెూటల్స్ ఎదుట పూర్తిస్థాయిలో లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా హెూటల్స్ లో మద్యం సేవించరాదన్నారు.. దీని నిమిత్తం తనిఖీలు నిర్వహించగా ఎక్కడ మద్యం సేవిస్తున్నట్లు (మందు సెట్టింగ్) లేదని గుర్తించడం జరిగిందన్నారు... ముఖ్యంగా దూరప్రాంతాలు ప్రయాణించే ప్రయాణికులు హెూటల్స్ వద్ద వాహనాలు ఆపినప్పుడు వారి యొక్క సామాన్లను భద్రంగా, చూసుకోవలసిన బాధ్యత, దొంగతనాల గురించి తెలియపరిచే విధంగా ఫ్లెక్సీలు, మైక్ అనౌన్స్మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా పంజాబీ హెూటల్ వద్ద లారీల కొరకు ఉన్నటువంటి పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో పార్కింగ్ చేసిన వాహనాలులో క్యాష్ ను లారీ క్యాబిన్లో ఉంచరాదని డ్రైవర్లకు తెలియజేయాలన్నారు. ప్రత్యేకంగా గార్డును ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందన్నారు... ఈయన వెంట గండేపల్లి ఎస్ఐ శివనాగు బాబు, సిబ్బంది ఉన్నారు..

# ఇంతకీ ఆ మాఫియా డాన్ ఎవరంటే?యనమల ఇలాకా అంటేనే హడలెత్తుతున్న గ్యాంగ్

ప్రజా భూమి తుని







నీ వాడు..నావాడనే తారతమ్యం చూపికండి. ప్రజా ధనాన్ని లూటీ చేసినా అక్రమ దందాలు వెలగబెట్టినా ఎంతటి వారినైనా ఉపేక్షించ వద్దు. ఇవి టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడి ఆదేశాలు. ఈ ఆదేశాలు పకడ్బందీగా అమలు జరుగుతుండటంతో మాఫియా గ్యాంగ్ ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అధికారంలో ఉన్నామని కొంతమంది రింగ్ మాస్టర్లు చక్రంతిప్పేందుకు కపట నాటకాలాడుతున్నారు. ఇక రింగ్ మాస్టర్ మనోడే కదా అని అక్రమార్కులు దందా లకు చొరబడ్డారు. అక్రమ వ్యాపార సామ్రాజ్యం పై పగటి కలలు కన్నారు. జూదం, కోడిపందాలు మద్యం వ్యాపారులతో రెండు చేతులా డబ్బులు లాగేద్దామని స్కేచ్ వేసారు. అక్రమ మద్యాన్ని చెలయేరులా ప్రవ హింప చేసేందుకు తెగ తాపత్రయం పడ్డారు. అయితే సుపరిపాలకుడి ముందు కుప్పిగంతులు పారడం లేదు. అగ్రజుడు యనమల ఇలాకాసుభిక్షం. తన కుటుం బాన్ని 40 ఏళ్ళుగా నెత్తిన పెట్టుకొని మోస్తున్న నియోజకవర్గ ప్రజలు తన బిడ్డను కూడ దశాబ్దాల కాలం ఆదరించాలని ఆకాంక్షిస్తున్న యనమల పదవులను త్యజించి నియోజకవర్గంలో అభివృద్ధి పూల బాట పరిచే సంకల్పంలో ఉన్నారు ఇది ఇలాగే ఉంటే యనమల కన్నుగప్పి టక్కూ టమారిలతో అంతా మేమేనన్న భావనను ప్రజల్లోకి తీసుకెళ్ళి మాఫియా గ్యాంగ్ కు ఊతమిస్తున్నారు. కాని మాఫియా పప్పులుడగలేదు .పిల్లకాకికి ఏమి తెలుసు వుండేలు దెబ్బ అన్న సామెతను ప్రజలే ఇక్కడ గుర్తు చేస్తున్నారు. అపర చాణక్యుడి ముందు ఈ వ్యవహారాలేంటని జనం ప్రశ్నిస్తున్నారు. పెద్దాయన ఇక్కడే తిష్ట వేసి అభివృద్ధి పునాదులు పరుస్తుంటే పొగరు బోతు గిత్తల పోకిరి చేష్టలపై జనం గుర్రుగా ఉన్నారు.

ఏది ఏమైనప్పటికీ పారదర్శకుడు యనమల నీతివంతమైన పాలనకు గీటురాయి వేయడంతో యనమల ఇలాకా అంటేనే మాఫియా హడలెత్తి పోతుంది. అయితే చెలరేగుతున్న మాఫియా లీడరు ఎవరంటా అనే గుసగుసలు నియోజకవర్గ మంతా వినిపిస్తున్నాయి.

# పూర్వ విద్యార్థుల సన్రైజ్ టీం సభ్యులతో సహాయంతో సుమారు 6 లక్షలతో పాఠశాల విద్యార్థులకు సైకిల్ స్టాండ్ నిర్మాణం



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామం నందు వెంగలి నాగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సన్రైజర్స్ క్రికెట్ టీమ్ అంతా కలిసి విద్యార్థులకు అవసరమైన సైకిల్స్ నిలుపుటకు సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారని 350 మంది సైకిల్ తీసుకుని వస్తున్నారని కానీ దాన్ని నిలుపుటకు సరైన సైకిల్ స్టాండ్ షెడ్ లేదని దానికోసం అదే స్కూల్ లో పూర్వ విద్యార్థులైన సన్రైజ్ క్రికెట్ టీం ముందుకు వచ్చి దానికి కావలసిన ఖర్చులు తామే భరిస్తామని తమ సొంత నిధులతో సైకిల్ షెడ్ నిర్మిస్తామని తెలిపారు. విద్యా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సుమారు 6,00,000 లక్షల రూపాయలు వెచ్చించి వీరు చేస్తున్న సేవలను చూస్తూ మరింత మంది ముందుకు వస్తారని స్కూలు మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. జట్ల దాసు వారి కుమారుడు జట్ల సూరిబాబు ఎన్ఆర్ఐ వెంటనే స్పందించి తన వంతు సాయం చేస్తానని తెలిపారని, అలాగే మాజీ ప్రెసిడెంట్ గాది వీరభద్ర రావు, కుమారుడు అప్పారావు, పశ్చిమగోదావరి జిల్లాలో ఎస్పైగా పనిచేస్తున్న వెలుగుల అప్పాలరాజు, సన్రైజ్ టీం 18 మందితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమగిరి రాంబాబు, ఎంపీటీసీ సత్తిబాబు, స్కూల్ హెడ్మాస్టర్ చక్రపాణి, గారపాటి శ్రీనివాస్, జి.దాసు, జి.బాబ్జి, జి.కొండబాబు, అప్పారావు ప్రముఖ నాటక రచయిత బర్రె సత్యనారాయణ,, స్కూల్ యాజమాన్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ మసిరపు బుజ్జి నాగేశ్వరరావు దంపతులు జనసేనలో చేరిక

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం






గత ప్రభుత్వంలో మున్సిపల్ ఎన్నికల అనంతరం వైస్ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన మసిరపు బుజ్జి నాగేశ్వరరావు వారి అనుచరులతో ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీలో గురువారం జాయిన్ అయ్యారు. ఈ మేరకు నగర పంచాయతీ ఏలేశ్వరం చైతన్య నగర్ కాలనీ గొల్లల మెట్ట వద్ద ఉన్న కార్మిక భవనంలో గురువారం ఏర్పాటుచేసిన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వరుపుల తమ్మయ్య బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నీతి నిజాయితీలకు మారుపేరు జనసేనని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదవిని చేపట్టిన దగ్గర్నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతుతో అలుపెరగని ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ రానున్న కాలంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలకు మించి ప్రజా సేవా కార్యక్రమాలు చేస్తారని ఆయన అన్నారు. గతంలో తను ఎంపీపీగా ఉన్నప్పుడు చైతన్య నగర్ కాలనీలో రోడ్లు, కాలువలు, ఇళ్ల పట్టాలు ప్రజలకు ఇప్పించిన సంగతి గుర్తు చేశారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి వందమందికి పైగా చైతన్య నగర్ కాలనీవాసులు, వైస్ చైర్ పర్సన్ దంపతులు మసిరపు బుజ్జి నాగేశ్వరరావు జనసేనలో జాయిన్ అవ్వడం శుభ పరిణామన్నారు. ఈ సందర్భంగా మసిరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒరుపుల తమ్మయ్య బాబు ఏలేశ్వరం మండలం ఎంపీపీగా చైతన్య నగర్ కాలనీకి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెప్పించిన గ్రాండ్లను వివరించారు. నేడు కొంతమంది చైతన్య నగర్ కాలనీకి అన్నీ మేమే చేశామంటూ చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైస్ చైర్ పర్సన్ గా ఎన్నుకోబడినా పూర్తిస్థాయిలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయలేకపోయామని కూటమి ప్రభుత్వ మద్దతుతో జనసేన పార్టీ, తమ్మయ్య బాబు ఇచ్చిన హామీతో పదవీకాలం పూర్తయ్యేసరికి కాలనీలో నెలకొన్న, పరిష్కారం కానీ పనులన్నింటినీ నెరవేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షత భజంతుల లక్ష్మణరావు వహించగా గోకాడ సుబ్రహ్మణ్యం, తాడి రాజు, మామిడి జనార్ధన్, కొల్లి అప్పారావు, లాజర్, శశి వెంకటేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు శ్రీను, బంక కోదండ రాంబాబు, యువజన నాయకుడు వరుపుల సాయి, భారీగా మహిళలు, యువత, చైతన్య నగర్ కాలనీవాసులు పాల్గొన్నారువారికి తమ్మయ్య బాబు జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.


# చండీయాగం నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు

## -హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు చండీయాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి దంపతులు హాజరయ్యారు. భవాని భక్తులకు బిక్ష ఏర్పాటు చేసి తాంబూలం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ దంపతులు మాట్లాడుతూ దేవీ నవరాత్రులు ఎనిమిదవ రోజు పురస్కరించుకుని గురువారం అమ్మవారు కనకదుర్గ అమ్మవారి రూపంలో దర్శనం ఇవ్వడం జరుగుతుందని జిల్లాలోని నియోజకవర్గంలోని ప్రజలకు, రైతులకు, అన్ని వర్గాల వారికి ఆ దుర్గాదేవి కటాక్షం లభించాలని ఆ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని అందరికీ మంచి జరగాలని ఈ చండీయాగం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోట సర్వారాయుడు సునీత దంపతులు, ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, కందుల చిట్టిబాబు, తోట రవి, తోట గాంధీ, వీరం రెడ్డి కాశిబాబు, జీను మణి బాబు, అడబాల వెంకటేశ్వరరావు, జాస్తి వసంత్, చదరం చంటిబాబు, పాఠం శెట్టి రవి, బస్వా వీరబాబు, నీలం శ్రీను, రేఖ బుల్లి రాజు, పైడిపాల సూరిబాబు, అడబాల భాస్కరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, కందుల బాబ్జి, వేములకొండ జోగారావు, బొజ్జపు శ్రీను, అధిక సంఖ్యలో భవానీలు భక్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# గ్రామంలో కనకదుర్గ అమ్మవారికి చీర సారి అందజేసిన తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలో వెలసినటువంటి శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. దుర్గాష్టమి సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారికి చీర సారి అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రమేష్ కి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, గొల్లయ్య, దత్తయ్య, గోవింద్, రేవూరి శ్రీను, బచ్చల రాజు, కాయల మణికంఠ ఇతరులు పాల్గొన్నారు

# కనకదుర్గ అమ్మవారిగా జగ్గంపేట దేవి సెంటర్లోని అమ్మవారు

ప్రజా భూమి జగ్గంపేట



గురు వారం ఎనిమిదవ రోజున మన దేవీ సెంటర్ నందు వెలసిన లలితా భువనేశ్వరీ దేవి అమ్మవారు దుర్గాష్టమి సందర్భంగా అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ శ్రీ శ్రీ శ్రీ కనక దుర్గా దేవీ గా దర్శనం ఇస్తున్నారు... ఈ రోజు అమ్మవారి అలంకరణకు అమ్మ వారిపై అపారమైన భక్తి తో చీరను సమర్పించిన వారు కీ"శే"నాళం వెంకట్రావు భార్య లక్ష్మి ,వారి కుమారుడు గౌతమ్(మెడికల్స్) సమర్పించారు..

# తెలుగుదేశం పార్టీ యువ నాయకుడి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ యువజన అధ్యక్షుడు నూతటి ప్రకాష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన శ్రేయోభిలాషులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఠాపురం మండలం మాధవాపురం గ్రామానికి చెందిన నూతటి ప్రకాష్ యువకులకు ఎంతో మందికి ధైర్యం చెబుతూ అండదండలుగా నిలిచి సమస్యలపై పోరాటం చేసేవారు అని ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా మొదలుపెట్టిన ఆయన ప్రయాణం తెలుగుదేశం పార్టీ యువజన నాయకుడిగా కొనసాగుతున్నారు అని, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మకి అత్యంత సన్నిహిత వ్యక్తుల్లో ఒక వ్యక్తిగా గుర్తింపు పొందారు. గతంలో వర్మకు తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వనప్పుడు నూతటి ప్రకాష్ చేసిన పోరాటం అందరికీ తెలిసిందే అని మంచికి మారుపేరుగా చెప్పుకునే వ్యక్తుల్లో ఒక వ్యక్తి ప్రకాష్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కొట్టుకుంటున్నామని శ్రేయోభిలాషులు మరియు అభిమానులు తెలిపారు.

# ముగిసిన మట్టి శివలింగాలు తయారు

ప్రజాభూమి తుని

కాకినాడ జిల్లా తుని పట్టణంలో పట్టి శివలింగాలు తయారు చేసే కార్యక్రమం ఈరోజు సాయంత్రంతో ముగిసినట్లు ఆర్యవైశ్య సంఘంప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా లింగాకారాలు చుట్టూ మహిళలు ప్రత్యేక ప్రదక్షిణలు నిర్వహించి పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు కుక్కడపు బాలాజీ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనం ద్వారా పంపినట్లుగా పేర్కొన్నారు.



ప్రజాభూమి
రాజమహేంద్రవరం

# డీ ఎస్సి పోటీ పరీక్షలు కోసం వసతి తో కూడిన శిక్షణ

## నోడల్ ఏజెన్సీస్ నుంచి దరఖాస్తులు ఆహ్వానం - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్సి ఎస్టీలకి చెందిన డిస్సికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులకు వసతి తో కూడిన శిక్షణ అందజేసేందుకు ఆసక్తి కలిగిన ఏజెన్సీస్ నుంచీ దరఖాస్తులను ఆహ్వానిస్తూన్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 5050 ఎస్సి, ఎస్టీ విద్యార్ధులకు రెసిడెన్సియల్ విధానంలో డీఎస్సీ, శిక్షణ ఇచ్చుటకు నిర్ణయంచడం జరిగిన నేపధ్యంలో ఈ మేరకు ఆసక్తి కలిగిన నోడల్ ఏజెన్సీస్ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో ఎస్సీ ఎస్టీ శిక్షణ సంస్థల యందు సాంఘిక గిరిజన సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్ లలో నందు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డిఎస్సీ రిక్రూట్మెంట్లకు కోచింగ్ ఇచ్చిన అనుభవం, గతంలో నిర్వహించిన డీఎస్సీ రిక్రూట్మెంట్ లో శిక్షణ ఇచ్చిన అభ్యర్ధులలోకనీసం 100 మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలని, ఇతర నియమ నిబంధనలు కోసం వెబ్ సైట్ ను సందర్శించాలని తెలియ చేశారు. శిక్షణ సంస్థలు నిర్ణీత ఫారం ను అక్టోబర్ 7 నుండి డౌన్లోడ్ చేసుకునేందుకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ధరఖాస్తు చేసుకోవడానికి అక్టోబరు 21 వ తేదీ చివరి తేదీ అని ఆ ప్రకటనలో తెలిపారు.

# తూర్పు గోదావరి జిల్లాను మాన్యువల్ స్కావెంజర్స్, ఇస్-సానిటరి లే ట్రిన్స్ లేని జిల్లాగా ప్రకటన

## - అక్టోబరు 24 వరకూ అభ్యంతరాలు స్వీకరణ - ఇన్చార్జి డి ఎస్ డబ్ల్యూ వో సందీప్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సుప్రీం కోర్టు న్యూడిల్లి మరియు ప్రభుత్వం వారి ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ మరియు ఇస్-సానిటరి లటిన్స్ వివరముల పై సర్వే చేపట్టి నట్లు ఇన్చార్జి జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎం సందీప్, శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సర్వే నందు తూర్పు గోదావరి జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్స్ మరియు ఇస్-సానిటరి లెట్రిన్స్ లేవని జిల్లా పంచాయితీ కార్యాలయము , జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయముల నుండి నివేదికలు అందినవని తెలియ చేశారు. నివేదికలు ఆధారంగా తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి జిల్లాని మాన్యువల్ స్కావెంజింగ్ ఫ్రీ( లేని) జిల్లాగా ప్రకటించడం జరిగినదని తెలిపారు. ఈ విషయంపై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో అక్టోబర్. 24 వ తేది లోపు సంబంధిత మున్సిపాలిటి/మండల ప్రజా పరిషత్ అధికారులు ద్వారా మీ వివరములను జిల్లా షెడ్యుల్ కులముల సంక్షేమ మరియు సాధికారత కార్యాలయము, ఆర్డీవో కార్యాలయం ఆవరణ, రాజమహేంద్రవరం , తూర్పు గోదావరి జిల్లా వారికీ తెలియ చేయ వలసినదిగా కోరడమైనది

# సూపర్ బజార్ ధరలు అందుబాటులో ఉంచాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ సూపర్ మార్కెట్ రిటైల్ దుకాణంలో నిత్యవసర వస్తువుల ధరలు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని ఆ బజార్ను అభివృద్ధి పథంలో పనిచేసేలా చొరవ తీసుకోవాలని సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణను 93 బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర్ గణేష్ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణను సూపర్ బజార్లోని ఆయన చాంబర్లో మాకిరెడ్డి ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలే చిత్రపటాన్ని బహూకరించారు.

ఈ సందర్భంగా భాస్కర్ గణేష్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన సూపర్ బజార్ చైర్మన్గా ఆది నారాయణ చేపట్టడం తమకు చాలా సంతోషకరమన్నారు. బీసీ నాయకుడిగా ఉంటూ ఎన్నో ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొన్న ఆదినారాయణ అదే తరహాలో సేవలను సూపర్ బజార్కి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలకు చెందిన నాయకులు ఎవిడి మెంటారావు, ఆవుపాటి ఉమాశంకర్, చిలుకు గంగబాబు తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల శాఖ తీరుపై ఎమ్మెల్యే వనమాడి అసహనం

## అధికారులు ద్వారంపూడికి తొత్తులుగా పనిచేస్తున్నారని విమర్శ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పౌరసరఫరాల శాఖ చెందిన అధికారులు నిర్వహిస్తున్న తీరుపై కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అసహనం వ్యక్తం చేశారు. కాకినాడ పోర్ట్ ఏరియాలో ఐదు సార్టెక్స్ మిల్లులకు 15 రోజుల క్రితం అక్కడ కార్యకలాపాలు ఆపాలంటూ నోటీసులను పౌర సరఫరాల అధికారులు ఇచ్చినట్లు చెప్పారు. ఐదు మిల్లులు కార్యకలాపాలు ఆపివేయగా ఈ ఐదు మిల్లులుపై సుమారు 5వేల మంది వరకు కుటుంబ సభ్యులు జీవిస్తున్నారన్నారు. ఇవేమీ పట్టించుకోకుండా ఇదే ఏరియాలో శ్రీ చిత్ర ఆగ్రో ఎక్స్పోర్ట్ మిల్లు తీసుకున్న నోటీసులను పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా మిల్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ మిల్లు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారిదని చెప్పారు. గురువారం ఎమ్మెల్యే వనమాడి ఆ మిల్లులో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఆపై విషయాలను వివరించారు. కాకినాడలో పౌరసరఫరాల అధికారుల తీరు సరిగా లేదని ఇంకా వారు వైకాపా నేతల కనుసన్నల్లోనే పనిచేస్తున్నారని వీరిపై ఫిర్యాదు చేయనున్నట్లు వనమాడి చెప్పారు.

# రతన్ టాటా కు లోకేష్ ఫౌండేషన్ నివాళులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




భారత పారిశ్రామిక దిగ్గజం, పద్మవిభూషణ్ రతన్ టాటా మృతి పట్ల నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రతన్ టాటా, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టాటా సంస్థను పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చేసి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మహనీయులు టాటా అన్నారు. తన ఆదాయంలో అధిక భాగం సేవకార్యక్రమాలకు వెచ్చించిన సేవా తత్పరుడు అని కొనియాడారు. అనంతరం అన్నా జనార్ధన్ కేరేట్ ద్వారా 862వ రోజు పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండపాక నాగబాబు, కర్రి వీరబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# కోటిపల్లి నరసాపురం ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం




కోటిపల్లి- నరసాపురం ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధి ,కారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమలా పురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ , రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమావేశమై సమీక్షించారు. గత నెలలో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్లో భాగమైన అమలాపురం మండలం బట్నవిల్లి - మల్కిపురం మండలం గుడిమెళ్ళంక వరకు ఉన్న ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో డిపార్ట్మెంట్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతున్న గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో బృందాలు నియమించి సర్వే చేశారు. ఆయా బృందాలు శాఖల వారీగా ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాం గానికి నివేదిక సమర్పించారు. ఆయా సమస్యలను పరిష్కరించడానికి క్షేత్రస్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బట్నవిల్లి నుంచి గుడిమె ళ్ళంక వరకు రైల్వే లైన్మెన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శివకోడు చింతపల్లి దగ్గర ప్రతిపాదిత రైల్వే లైన్ గెయిల్ పైప్లైన్ ను క్రాస్ అవుతుందని అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంటుందని గెయిల్ అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి కుదురు మండలం కొండాలమ్మ చింత వద్ద కూడా ఓఎన్జిసి పైప్లైన్లను ప్రతిపాదిత రైల్వే అలైన్మెంట్ లైన్ క్రాస్ అవుతుందని.. పైప్ లైన్లకు డామేజ్ అవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఓఎన్జిసి అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. మల్కిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందనన్నారు. ఆ చెరువు మీద ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతుందని .. సంబంధిత గ్రామపంచాయతీ ప్రజలను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు తహసిల్దార్లు రైల్వే లైన్ అలైన్మెంట్ లో భాగంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను క్రోడీకరించి రైల్వే అధికారులకు అందించడం జరుగుతుందని రైల్వే అధికారులు వాటికి తగ్గట్టు అవసరమైన చోట్ల ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం రైల్వే లైన్ అలైన్మెంట్లో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం వంటివి చేస్తూ రైల్వే నిర్మాణ పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ సూచించారు. రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల స్వప్నమని.. కోనసీమ ప్రాంతం లో రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్నాయని ఎట్టి పరిస్థితుల్లోనూ రైల్వేలైన్ను నిర్మించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడానికి రైల్వే మార్గం చౌకైనదన్నారు. 2000 సంవత్సరంలో శంకుస్థాపన చేసిన రైల్వే లైన్ను ఇప్పటికీ పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రతిసారి రైల్వేలైన్లైన్మెంట్లు మారుస్తు న్నారని.. ఇంతవరకు భూసేకరణ పూర్తి చేయలేదని అలైన్మెంట్, భూ సేకరణ పూర్తి చేసి కోనసీమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. రాజకీయంగా అన్ని రకాలుగా రైల్వే నిర్మాణానికి సహకరిస్తామని నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన రైల్వే లైన్ పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టినిషాంతి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారులు కే మాధవి, శ్రీకర్, కతీబ్ కౌశర్ బానో, రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామలింగరాజు, వివిధ జిల్లా అధికారులు తహసిల్దారులు, ఓఎన్జిసి గేయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# 18న తునిలో మెగా జాబ్ మేళా

## పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి తుని




నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన కోసం ఈనెల 18న మెగా జాబ్ మేళా ఏర్పాటు చేసామని తుని శాసన సభ్యురాలు యనమల దివ్య చెప్పారు. ఆందుకు సంబందించిన పోస్టర్లను తేటగుంటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు,పలు కంపెనీల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన తుని జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో వివిధ కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు . మొత్తం 1004 ఉద్యోగాలు ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేస్తారని చెప్పారు .ప్రఖ్యాతి గావించిన కంపెనీలు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమం వికాస సంస్థ పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వికాస సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , అసిస్టెంట్ మేనేజర్ పవన్, ప్లేస్ మెంట్ ఆఫీసర్ శివ రామకృష్ణ,, డాక్టర్ గంట్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మద్యం కేసులో నిందితులకు రిమాండ్

ప్రజా భూమి తుని

అక్రమార్కులకు దండన తప్పవని గట్టి హెచ్చరికలే వెళ్తున్నాయి. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేఘనాపాటిలపై తుని రూరల్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. అక్రమ మద్యం నిల్వలపై తుని ఎస్ అన్నవరం పంచాయితీ పరిధిలోని గణపతి నగర్, రూరల్ మండలం కేవో మల్లవరంల్లో సీఐ చెన్నకేశవరావు,రూరల్ ఎస్సై కృష్ణమాచార్యులు మెరుపు దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసారు. గణపతి నగర్ కేసులో పట్టు బడిన సుర్ల వెంకట గోవిందరాజు, పసగడుగుల శ్రీను లను,కేసులో మల్లవరం కేసులో పట్టుబడిన గాలి గోవిందు, గాలి కృష్ణలను కోర్టులో హాజరు పరిచామని రూరల్ ఎస్సై చెప్పారు. కోర్టు నలుగురికి రిమాండ్ విధించిందని చెప్పారు

# దుర్గా మీనాక్షి అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం మండలంలోని సీతయ్యమ్మపేటలోని మెట్టపై కొలువై వున్న శ్రీ దుర్గా మీనాక్షి అమ్మవారిని, కత్తిపూడిలోని కనకదుర్గ అమ్మవార్లను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా గురువారం దర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గా మీనాక్షి అమ్మవారికి ప్రీతికరమైన దుర్గాష్టమి పర్వదినంలో అమ్మవారిని దర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్యే సత్యప్రభకు ఆలయ ధర్మకర్తలు తులసి ఆనందరావు, సాత్విక్ ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ ఆలయ అర్చకులు సతీష్ కుమార్శర్మ వేద మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం ధర్మకర్త తులసి ఆనందరావు దంపతులు, సాత్విక్ దంపతులు ఎమ్మెల్యే సత్యప్రభను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, దుర్గా మీనాక్షి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసారు. కత్తిపూడిలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం మండల కేంద్రం శంఖవరంలోని అంబేద్కర్ నగర్ లో టిడిపి కార్యకర్త పులి రవిశంకర్ గృహ ప్రవేశానికి హాజరై రవిశంకర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ వెంట టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్, టిఎన్టీయుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ, టిడిపి నేతలు కీర్తి సుభాష్, యాళ్ళ జగదీష్, అంబటి రాంబాబు, బొమ్మిడి సత్యనారాయణ, ఈగల దేవుళ్ళు, సాధనాల లక్ష్మీబాబు, నాయుడు ఈశ్వరరావు, బొర్రా వాసు, వరప్రసాద్, జట్లా శ్రీను, రౌతు శ్రీను, గాబు సుభాష్, అన్నవరం ఎస్ఐ జి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కత్తులగూడెం శిరికర్ణాల వీధి నందు దేవీ నవరాత్రుల సందర్భంగా అత్యంత ఘనంగా దుర్గాదేవి సంబరం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణం కత్తులగూడెం శిరికర్ణాల వీధి నందు దేవీ నవరాత్రుల సందర్భంగా అత్యంత ఘనంగా దుర్గాదేవి అమ్మవారి జాతర అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పూర్వీకులైన తాత ముత్తాతల నుండి అమ్మవారిని నెలకొల్పి ప్రతి సంవత్సరం అత్యంత ఘనంగా శిరికర్ణాల అందరూ ఒక మాటపై నడుస్తూ ఈ జాతర నిర్వహిస్తున్నామని మాకు వెన్నుండి నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఒక్కరోజు ఒక్కొక్క విశిష్టత కలిగిన పూజా కార్యక్రమాలు సంబరాలు మరియు గరగా గజాతర వంటివి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలు వారు,శిరికర్ణాల కుటుంబ సభ్యులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పెనుమళ్లలో విద్యుత్ సర్క్యూట్ తో తాటాకు ఇల్లు దగ్ధం!

**పది వేలరూపాయలు నగదు అందజేసిన మంత్రి తండ్రి సత్యం.**
**ప్రభుత్వపరంగా మరో అయిదువేలు,25కేజీలు బియ్యం అందజేత.**
**నిత్యావసర సరుకులు సమకూర్చిన జనసేన నేత సతీష్.**

ప్రజాభూమి, రామచంద్రపురం.





రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం, పెనుమళ్ల గ్రామంలో అంగన్వాడి టీచర్ శంభత్తుల ఇందిరకు చెందిన తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయింది . దీంతో ఆకుటుంబం నిరాశ్రయులై కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. విషయం తెలిసి రాష్ట్ర కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ స్పందించి ఆయన స్థానికంగా లేకపోవడంతో ఆయన తండ్రి సత్యం హుటాహుటిన వెళ్ళి ఆ కుటుంబానికి సంఘటనాస్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం గా 10 వేల రూపాయలు సత్యం అందచేసారు అలాగే త్వరలోనే ఇల్లు కట్టుకోడానికి తగిన ఏర్పాటు ప్రభుత్వం ద్వారా చేయిస్తామని బాదితు రాలుకి ఈసంద,ర్భంగా హామి ఇచ్చారు. అలాగే త్వరల ఇందిర కుమారుడుకి ఉద్యోగ బద్రత కల్పిస్తామని సత్యం వారికి భరోసా ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ పరంగా అధికారుల ద్వారా 5ఐదువేల రూపాయలు25 కేజీల బియ్యం అందజేశారు. స్థానిక కూటమి నాయకులు దేగల సతీష్ ద్వారా నిత్యావసర సరుకులు సమకూర్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులంతా ఈ కష్టకాలంలో బాదితు రాలుకి తమతమ స్థోమతకు తగ్గ సహాయం చేసి ఆ కుటుంబానికి ఆసరాగా నిలవాలని మంత్రి తండ్రి సత్యం ఈసంధర్భంగా సూచించారు ఈ పర్యటనలో పాల్గొన్న కూటమి నాయకులు,గ్రామ పెద్దలు ఆ కుటుంబానికి తగిన సహాయం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పేపకాయల బాబ్జీ,మాజీ సర్పంచ్ వనుం వీరబ్రహ్మం,సలాది సత్యనారాయణ, తేజా, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, పాల్గొన్నారు.

# పెన్నా నదిలో గల్లంతైన యువకుడు మృతి

## పంచనామా నిమిత్తం కడప రిమ్స్ తరలింపు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలం పెన్నా నది లో లెవెల్ వంతెన దగ్గర బుధవారం కడప బీడీ కాలనీ చెందిన వ్యక్తి జేమ్స్(28) పెన్నా నదిలో గల్లంతయ్యాడు విషయం తెలుసుకున్న పోలీసులు అదేరోజు విస్తృత గాలింపు చర్యలు చేపట్టిన ఆచూకీ లభ్యం కాలేదు గురువారం ఉదయం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ పరవేక్షణలో పెన్నా నదిలో గజ ఈతగాల్ల సహాయంతో లో లెవెల్ వంతెన వద్ద నీటిలో దిగి పరిసర ప్రాంతాల నందు గాలింపు చర్యలు చేపట్టగా సమీపంలో ఉన్న కంప చెట్టు దగ్గర జేమ్స్ మృతదేహం లభ్యం కావడంతో పెన్నా నది నుండి వెలికి తీశారు స్థానిక పోలీస్ సిబ్బంది బంధువులు యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిమిత్తం కడప రిమ్స్ తరలించారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ లో కాజ్వే వద్ద రహదారికి ఇరువైపులా పెన్నా నది పరిసర ప్రాంతాలకు వెళ్లకుండా రోడ్డు పూర్తిగా బ్లాక్ చేశామని అవగాహన లేకుండా పెన్నా నదిలోకి ఎవరు దిగకూడదని ఆయన అన్నారు కొత్త వ్యక్తులు ఎవరైనా కూడా ఆ ప్రాంతాలలో ఉంటే వెంటనే సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు తెలియజేశారు

# మహిషాసుర మర్దిని అలంకారంలో వాసవి దేవి భక్తులకు దర్శనం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మెయిన్ బజార్ అమ్మవారి శాలలో శరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం నాడు దుర్గాష్టమి శుభ సందర్భంగా మహిషాసుర మర్దిని అలంకారంలో వాసవి మాత భక్తులకు దర్శనం అనంతరం అమ్మ వారికి అర్చకులు ఏలేశ్వరం గురుస్వామిపంచా మృతాలతో అభిషేకం దున్నపోతు ఊరేగింపు మహిషాసుర వధ సహస్రనామార్చన కుంకుమార్చన నవదీపమంగళ హారతులు పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు కనులారా తిలకించి అమ్మవారిని దర్శించుకున్నారు ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త సోమిశెట్టి మనోహర్ బాబు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్యక్రమంలో యువకులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తుమ్మలకుంట ఈశ్వరయ్య, పెండ్యాల కిరణ్, హరి, లోకేష్ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# డీఎస్పీ మురళిని మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్ ను ఆయన కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగాకలిసి దుశాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం లోని ప్రజా సమస్యలు , కాంగ్రెస్ పార్టీ నాయకుల సమస్యలు ఏవైనా ఉంటే మీ దృష్టికి తీసుకొస్తామని ఆయనకు తెలిపారు. ఇందుకు డిఎస్పి సౌదానంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, వంశీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ ను పరిశీలించిన ఆర్డీవో

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపల్లిలో గ్రామోదయం నవోదయం కార్యక్రమంలో ఆర్డిఓ భాను శ్రీ అన్నపూర్ణ ప్రత్యూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో బాలింతలకు అంగన్వాడి సెంటర్లో నుండి ప్రభుత్వ అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని కచ్చితంగా అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే హౌసింగ్ కింద మంజూరైన ఇండ్లను ఆమె పరిశీలించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు పెడుతున్న పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. అంగన్వాడి సెంటర్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు. వారికి కచ్చితంగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా లేదా అని అంగనవాడి టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాజరు పట్టీని పరిశీలించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. వార్డులో వీధిలైట్లు పగలు కూడా వెలుగుతున్నాయని పగలు వెలుగకుండా స్విచ్చులు బిగించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కు, మున్సిపల్ కమిషనర్ రాముడు తెలియజేశారు. బడ్జెట్ లేనందువలన స్విచ్లు బిగించలేదని తొందరలో బిగించే ఏర్పాటు చేస్తామని ఆమెకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, సిడిపిఓ శ్రీలత, ఏఎన్ఎంలు, మున్సిపల్ అధికారులు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ఇచ్చి ప్రాణాలను కాపాడండి

## - సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

ప్రజాభూమి, వేంపల్లె



రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్ ఎంఎస్ వీధిలో బోగా పార్వతమ్మ బ్లడ్ సెంటర్ సహకారంతో ఎంజి గ్రీన్ బ్యూటీ టెండర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువతకు పండ్లు, జ్యూస్, సర్టిఫికెట్లును సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు షబ్బీర్ వలి లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం శిబిరాలను ఏర్పాటు చేయడం వలన బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. రక్త దానం చేసేందుకు వేంపల్లెలోని హెచ్ డిఎఫ్ సి బ్యాంకు సిబ్బంది కూడ స్వచ్ఛందగా రావడం సంతోషకరమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. గర్భిణులకు, బాలింతలకు, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తం చాలా అవసరం ఉంటుందని చెప్పారు. అలాంటి వారికి అప్పన హస్తం ఇచ్చేందుకు దోహదపడుతాయాని చెప్పారు. ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిరం నిర్వాహకుడు మదార్ షావలి, సమీర్, హెచ్ డిఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ శిరిగిరెడ్డి అంకిరెడ్డి, షఫివుల్లా, సుబ్బారెడ్డి, రూక ప్రసాద్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, మునీర్ తో పాటు బోగ పార్వతి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనం

ప్రజాభూమి,మడకశిర



రొళ్ల మండలంలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆధ్యాత్మిక మహాక్షేత్రమైన రత్నగిరి కోటలో వెలసిన శ్రీ కాళికాంభ కమటేశ్వర స్వామి వార్ల ఆలయంలో గురువారం నవరాత్రి పర్వదినాల సందర్భంగా అమ్మవారు మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ అభివృద్ధి ట్రస్ట్ వారు భక్తులకు అన్నదానం చేశారు.

# గర్భవతులు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోండి

**- పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి**

**- పి ఎం ఎం వి వై ప్రోగ్రాంను పరిశీలించిన డిఎంహెచ్వో నాగరాజు**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట పిహెచ్సిని గురువారం నాడు డి.ఎం.హెచ్.ఓ నాగరాజు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ప్రధానమంత్రి వికాస్ యోజన ప్రోగ్రాం లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా గర్భవతులకుసూచనలు సలహాలు ఇచ్చారు డిఎంహెచ్ఓ మాట్లాడుతూ గర్భ వతులు తమకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య శాలలోని డాక్టర్లను సంప్రదించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని పౌష్టికాహారం సేవించడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని 108, 102 వాహనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వ వైద్య శాలలో వైద్యుల పర్యవేక్షణలో ప్రసవించడం వల్ల తల్లి బిడ్డకు క్షేమంగా ఉంటారని ప్రసవం అనంతరం 5000 నగదు అందజేయడంతోపాటు ఉచిత మందులు 102 వాహనంలో వారికి ఇంటి వద్దకు సురక్షితంగా వారి స్వస్థలానికి చేర్పించడం జరుగుతుందని అన్నారు ప్రభుత్వ వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమశ్వేత, సూపర్వైజర్ భాష, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారంతో దర్శనమిచ్చిన అమ్మవారు

ప్రజాభూమి పోరుమామిళ్ల:





పోరుమామిళ్ల పట్టణంలోనిశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గురువారం శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ మహిషాసుర మర్దినిదేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తాదులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరంశ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి దేవి నవరాత్రులలో బాగంగా శ్రీ మహిషాసుర మర్ధిని దేవి వేషధారణతో కళాకారులు అమ్మవారి శాలలో ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు అందరిని వారి ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు అమ్మవారికి ఉగ్రరూపాన్ని ప్రదర్శించడం అనంతరం ఆర్ట్ ఆఫీషల్ గా తయారుచేసిన దున్నపోతును బలి చేయడం వంటి కార్యక్రమాలను అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విశ్వనాధుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పలుకూరి రాధా కమిటీ సభ్యులు నిర్వహించారు కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచడం జరిగినది.

# నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యుడు విలవిల

**కూటమి ప్రభుత్వంలో సామాన్యుల నడ్డి విడుస్తున్న కూరగాయల, నిత్యావసర సరుకుల ధరలు**

**కూరగాయల దండలు మెడలో వేసుకొని నిరసన తెలియజేసిన చైర్మన్, వైకాపా నాయకులు**

ప్రజాభూమి, పులివెందుల



నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యుల నడ్డి విరిచే విధంగా కూరగాయల ధరలు, సరుకుల ధరలు పెరిగాయని , ఏం కొనేటట్టు లేదు ఏం తినే టట్టు లేదని కూరగాయల దండలు మెడలో వేసుకొని నిరసన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప,మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణ స్వామి,మాజీ చైర్మన్ రసూల్,మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైస్ చైర్మన్ హాఫీజ్,జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ లు పులివెందుల పట్టణం లోని రంగనాథ స్వామి కూరగాయల మార్కెట్లో ప్లకార్డ్స్ పట్టుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకూటమిప్రభుత్వం లో కూరగాయల ధరలు, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. చంద్రబాబు ఒక చందాల బాబు తయారయ్యారాని వారన్నారు కూటమి ప్రభుత్వం లో సామాన్య ప్రజలు బతకాలంటేనే చాలా ఇబ్బం దిగా ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో సామాన్య ప్రజలు ఏమి కొనలేక ఏమి తినలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఓ పక్క ఆయిల్ , కందిపప్పు, బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వారన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డ్ లలో టమోటాలు,ఎర్రగడ్డలు ప్రభుత్వం సబ్సిడీ కింద సామాన్య ప్రజలకు ఇవ్వ డం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని నిత్యవసర సరుకుల ధరలను తగ్గించే విధంగా సబ్సిడీ లో మార్కెట్లో అందజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి,ఖాదర్ భాషా, మల్లికార్జున,రంగనాయకులు, షాహిదా, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైకాపా నాయకులు కోళ్ల భాస్కర్,డేనియల్ బాబు, శ్రీనివాసరెడ్డి,రాజేష్ నాయుడు, కనక తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్డీవో ను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు




ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల నూతన ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన భాను శ్రీ అన్నపూర్ణ ప్రత్యూషను మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లై మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైకాపా నాయకులు కనక, రమేష్ లు ఆర్డీవో కార్యాలయం లోని ఆమె చాంబర్లో గురువారం మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు పులివెందుల పరిధిలోని సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు ఇందుకు ఆమె స్పందిస్తూ సమస్యల పరిష్కరించ డానికి కృషి చేస్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు.

# గర్భిణీ లకు ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రి నందు ప్రత్యేక పరీక్షలు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల ప్రభుత్వ 50 పడకల హాస్పిటల్ నందు గైనకాలజిస్ట్ డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు గురు వారం నిర్వహించడం జరి గింది. ఈ సందర్భంగా హాస్పి టల్స్ సూపర్డెంట్ డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ. ప్రధాన మంత్రి మాతృ శిశు సంక్షేమ పథకం కింద ప్రతి నెల ఉచిత స్కానింగ్ పరీక్షలు డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని ఈరోజు కూడా నిర్వహిం చడం జరిగిందని ప్రజలు అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ లక్ష్మి, ఏఎన్ఎంలు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో ఇసుక సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది.

**కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ జిల్లాలో ఇసుక సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కాకినాడ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు.ఉచిత ఇసుక పాలసీ కింద 8 జూలై 2024 నుండి ఇసుక సరఫరా చేయబడుతోందని, కాకినాడ జిల్లాలో, ఇప్పటి వరకు ఎటువంటి రీచ్‌లు/డీ-సిల్టేషన్ పాయింట్లు/ఇసుక డిపోలు ఉనికిలో లేవు డా. %దీ=% అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి జిల్లాల నుండి ప్రజల అవసరాల కోసం ఇసుకను సేకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక**

కాకినాడ జిల్లాకు నిర్దిష్ట రీచ్ కేటాయింపు కోసం తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్లు మరియు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లతో చర్చించి ఎప్పటికప్పుడు వినియోగదారులకు ఇసుకను సులభంగా సరఫరా చేసేందుకు కాకినాడ జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటోంది. తేదీ 14.09.2024 నాటి %+ూ% 52 ప్రకారం రవాణా ధరలు రాష్ట్రం అంతటా ఒకే విధంగా మరియు సహేతుకమైనవిగా చేయ బడ్డాయి. ధరల హెచ్చుతగ్గులు లేదా రవాణాదారుల దోపిడీ లేకుండా ఉండేలా రేట్లు నియంత్రించ బడ్డాయి.వినియోగదారులు ఇసుకను రవాణా చేయడానికి వారి స్వంత వాహనాలను ఎంచుకోవచ్చు లేదా నిర్ణీత రేటుతో ప్రభుత్వం అందించిన రవాణాను ఎంచుకోవచ్చు.ఈ సౌలభ్యత వినియోగదారులకు ఎంపికను ఎంచుకోవడానికి అధికారం ఇస్తుంది, ఇసుక సరఫరా సరసమైనది మాత్రమే కాకుండా వినియోగదారులకు స్నేహపూర్వకంగాకూడా చేస్తుంది. అంతేకాకుండా రవాణాదారుల కోసం రిజిస్ట్రేషన్ మరియు ఆర్డర్ కేటాయింపు ప్రక్రియను కూడా ప్రభుత్వం సులభతరం చేసింది. 80 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాలకు రేట్లు మరింత సహేతుకంగా ఉండేలా సమీక్షించబడ్డాయి.

**వెబ్‌సైట్ వివరాలు మరియు ఇసుక సరఫరా**

వెబ్‌సైట్ చిరునామా ఏపీ ఇసుక నిర్వహణ వ్యవస్థ ద్వారా సమర్థవంతంగా ఇసుకను విడుదల చేసేందుకు హైబ్రిడ్ విధానాన్ని అవలంబించారు. ప్రతి వారం, ఇసుక సరఫరా సామర్థ్యం రాబోయే వారానికి ఒకేసారి విడుదల చేయబడుతుంది, భవిష్యత్తులో ఇసుక అవసరాలకు వినియోగదారులకు ముందస్తు యాక్సెస్‌ని నిర్ధారించడం. ఇసుక సరఫరాను పర్యవేక్షించేందుకు జిల్లాలో ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.కాకినాడ జిల్లాలో, 257 మంది రవాణాదారులు తమ వాహనాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు, ఎందుకంటే ఇసుక రీచ్‌లు/డీ-సిల్టేషన్ పాయింట్లు ఉనికిలో లేనందున, తూర్పుగోదావరి ప్రక్కనే ఉన్న జిల్లాలతో పాటు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ నుండి వినియోగదారులకు ఇసుక సరఫరా చేయడానికి. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఎవరైనా అక్రమ ఇసుక విక్రయాలు లేదా హోర్డింగ్‌లకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. బ్లాక్ మార్కెటింగ్‌ను చురుకుగా పర్యవేక్షించాలని , నిరోధించాలని జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్‌లకు సూచించబడింది. ఉల్లంఘించిన వారికి బ్లాక్‌లిస్ట్‌తో సహా కఠినమైన జరిమానాలు ఉంటాయి.

ఎవరైనా ఇసుక గురుండి కంప్లైంట్ చేయదలిస్తే జిల్లా మైన్స్ అండ్ జియాలజీ ఆఫీసర్, కార్యాలయం కాకినాడ ప్రత్యేక టోల్ ఫ్రీ నెం. 1800-425-6019 మరియు ఇ-మెయిల్ ఫిర్యాదులు చేయడానికి అవకాశం ఉంది.టోల్ ఫ్రీ నెంబర్ గాని ఈమెయిల్ కి గాని వచ్చిన ఫిర్యాదులుఇసుక కార్యకలాపాలకు సంబంధించి. ఈ ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు. జిల్లా సులభతర కేంద్రాల ద్వారాతక్షణమే, సజావుగా ఉండేలా చూస్తారుకార్యకలాపాలు మరియు వినియోగదారుల సంతృప్తి.అక్రమ మైనింగ్, రవాణా, అదనపు ఛార్జీల వసూళ్లకు సంబంధించిన అన్ని ఫిర్యాదులను జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్‌లు తీసుకుంటాయి. ఇసుక తవ్వకం అండ్ రవాణా, మైనింగ్ నిబంధనలు, నిరోధించడం వంటి వాటిపై ప్రభుత్వ విధానాలను ఖచ్చితంగా పాటించేలా చేసేందుకు ప్రతి జిల్లాలో బహుళ-విభాగ అధికారులతో (గనులు, రెవెన్యూ, పోలీస్, పర్యావరణం, మొదలైనవి) జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బాడీగా పనిచేస్తుంది. అక్రమ కార్యకలాపాలు, మరియు వనరులను రక్షించడం. కాకినాడ జిల్లాలో ఇసుక రీచ్‌లు లేవు మరియు డీ-సిల్టేషన్ పాయింట్లు ఉనికిలో లేవు కాబట్టి రసీదులో లెక్కింపు ఛార్జీలు తలెత్తవు. జిల్లా స్థాయి సులభతర కేంద్రం %ూ/శీ% డిస్ట్రిక్ట్ మైన్స్ అండ్ జియాలజీ ఆఫీసర్, కాకినాడలో టోల్ ఫ్రీ నెం. 1800-425- 6019 మరియు ఇ-మెయిల్ తో కింది సిబ్బందిని నియమించడం జరిగింది.

1. కె పరిమళ మహిళా పోలీస్ 9848440832. 2. ఏ అన్నపూర్ణిమ దేవి మహిళా పోలీస్ 9441945284. 3. మోరంపూడి ప్రియదర్శిని మహిళా పోలీస్ 8985569223. 4. పి కృష్ణ తేజస్వి మహిళా పోలీస్ 8985938366. 5. ఎన్ ఆశాజ్యోతి సీనియర్ అసిస్టెంట్ 88897626744. జిల్లా స్థాయి సులభతర కేంద్రాలు బుకింగ్ మరియు డెలివరీ ప్రక్రియల అంతటా వినియోగదారుని సులభతరం చేస్తాయి మరియు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, వినియోగదారులు మరియు రవాణాదారుల మధ్య అంతరాన్ని తగ్గించడం, కమ్యూనికేషన్‌ను క్రమబద్ధీకరిం చడం, సకాలంలో డెలివరీలను నిర్ధారించడం మరియు ఫిర్యాదులను పరిష్కరించడం.బి. సులభతర కేంద్రాల నిబంధనలు వినియోగదారులతో పరస్పర చర్య రవాణాదారులతో సమన్వయం వాహనం బ్రేక్‌డౌన్ విషయంలో సహాయం రూట్ మానిటరింగ్ అండ్ విచలనాలు గ్రీవెన్స్ హ్యాండ్లింగ్‌టాస్క్ ఫోర్స్‌తో సమన్వయం వినియోగదారుల సంతృప్తిని పర్యవేక్షిం చడం సి. ఇంకా, ఏదైనా సాంకేతిక సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర స్థాయిలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు ఉన్నాయి.డి. రోజువారీగా ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా వినియోగదారుల సంతృప్తిని సంగ్రహిస్తున్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## బోరు వేయించి నీటి సమస్యను తీర్చినా ఎమ్మెల్యే

ప్రజాభూమి,మడకశిర



మడకశిర పట్టణంలోని 4వ వార్డులో తాగునీటి సమస్య ఏర్పడడంతో అవార్డు కౌన్సిలర్ హనుమంతు ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించి ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగవ వార్డులో బోరును తవ్వించారు. 15 అడుగులకే 3 ఇంచిలు నిరు దొరకడం ఆ వార్డు ప్రజలు ఆనందం ఉప్పొంగింది, అవార్డు ప్రజలు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ లు నరసింహ రాజు,హనుమంతు,జిల్లా మైనార్టి అధ్యక్షుడు భక్తర్ పాల్గొన్నారు.

## మడకశిర నుంచి కర్నూలుకు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి,మడకశిర



మడకశిర నుంచి కర్నూల్ కు గురువారం నూతన ఆర్టీసీ బస్సును మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర టిడిపి ఇన్చార్జ్ గుండు మల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు బస్సును నడిపి ప్రయాణికులకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు మడకశిర ఆర్టీసీ డిపో మేనేజర్ పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో గ్రామలను అభివృద్ధి పథంలో నడిపించండి

ప్రజాభూమి , రాప్తాడు



ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో గ్రామలను అభివృద్ధి పథంలో నడిపించండి అని ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, ఎంపీడీవో విజయ లక్ష్మి లు అన్నారు. గురువారం స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు మండ ల స్థాయి అధికారులకు సర్వసభ్య సమా వేశం నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా అన్ని శాఖల అధికారులు గ్రామ పంచా యతీలో జరిగిన అభివృద్ధి పనులను, జరగాల్సిన పనులను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎంపీ డీవోలు మాట్లా డుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని విద్యుత్ అధికారులు లైన్మెన్లు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరించాలని తెలిపారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు, అదేవిధంగా ఎంపీ టీసీ లకు గౌరవవేతనం చాలా నెలలు అందలేదని ఎంపీటీసీ రవి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎనర్జీఎస్ ఆర్టి కల్చర్ పథకాల పనుల్లో గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని పండ్ల మొక్కలు నాటకుండా బిల్లులో దుర్వి నియోగం చేశారని వాటిపై సమగ్ర విచా రణ జరిపించి రికవరీ చేయాలని సర్పంచులు సీనయ్య తిరుపాల్ ఉజ్జినప్ప నరేష్ ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందించారు కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామాంజనేయులు , వరలక్ష్మి, వైద్యాధికారి శివకృష్ణ , ఎంపీటీసీ ,జాఫర్, రవి , సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## జనవరిలో ప్రారంభించారు.. అక్టోబర్లో నిలిపివేస్తా మంటున్నారు

ప్రజాభూమి,మడకశిర:



మడకశిర నుంచి కర్ణాటక సిరాకు ఏపీఎస్ ఆర్టీసీ బస్ సర్వీస్ ను నాలుగేళ్ల తర్వాత తిరిగి ప్రారంభించారు.అయితే ఈ బస్సును ప్రయాణికులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకో లేకపోవడంతో డిపో అధికారులు ఈబస్సును నిలిపివేస్తున్నట్లు రొళ్ల మండలం ఎం. రాయపురం ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఈ బస్సు అటు కర్ణాటక ఇటు ఆంధ్ర సరిహద్దుల్లో నీ ఆలుది, మధుది, ఎం రాయపురం, మల్లీన మడుగు, సీనీ గిరి, మందలపల్లి, గుడిబండ మీదుగా మడకశిరకు చేరుకునేది ప్రయాణికులకు సమయానికి అనుగుణంగా నడిచేది ఈ సర్వీస్ బస్సు ను డిపో అధికారులు ఆదాయం తక్కువ సాకు చూపుతూ నిలిపి వేస్తున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు.ఈ బస్సు రోగులకు ఉపాధ్యాయులకు దూర ప్రాంతాల జిల్లా కేంద్రానికి వెళ్లే ఉద్యోగులకు ఎంతో ఉపయోగంగా ఉండని ఈ బస్సును నిలుపుదల చేయకుండా పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## దుర్గాదేవి అలంకరణలో అమ్మవార్లు

### -భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్





దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవార్లు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. హిందూపురం పట్టణ, పరిసర ప్రాంతాల్లోని దేవాలయాల్లో ఉదయం నుండి సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవార్ల ను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలు, అలంకరణ సామాగ్రితో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు, హోమాలు నిర్వహించారు. పట్టణంలోని జలదుర్గమ్మ, రేణుక ఎల్లమ్మ, మధుగిరి మారెమ్మ, గాయత్రి దేవి, అష్టలక్ష్మి దేవాలయం, పేట వెంకటరమణ స్వామి, వేణుగోపాలస్వామి, సూగూరు ఆంజనేయ స్వామి, కోటిపి చౌడేశ్వరి దేవి, ముద్దిరెడ్డిపల్లి పాండురంగ స్వామి దేవాలయాల్లో మూలవిరాట్లను అలంకరించి పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం నుండి మహిళ భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదం వినియోగం గావించారు. ఆయా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## యతీ నరసింగానందపై దేశద్రోహం కేసునమోదు చేయాలి

### -పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ప్రజాసంఘాలు

ప్రజాభూమి,హిందూపురం టౌన్



మహమ్మద్ ప్రవక్త పై విద్వేష వాఖ్యలు చేసిన మతవిద్వేషి యతీ నరసింగానందపై దేశద్రోహం కేసునమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం హిందూపురం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, మహమ్మద్ ప్రవక్త పై విద్వేష వాఖ్యలు చేసిన మతవిద్వేషి యతీ నరసింగానందపై దేశద్రోహం కేసునమోదు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, భారతదేశం ప్రజాస్వామ్య,సామ్యవాదల లౌకిక ,గణ తంత్ర దేశమని, ఇక్కడ అన్ని మతాలు సమానం రాజ్యాంగం అన్ని మతాలను సంస్కృతులను ఆచారాలను పాటించవచ్చని చెప్పడం జరిగిందన్నారు. ఎవరికి నచ్చిన మతాలను వారు అవలంభిస్తూ మత స్వేచ్ఛను ప్రసాదించడం జరిగిందన్నారు. అయితే గత కొద్దిరోజుల క్రితం ఉత్తరప్రదేశ్ లోని ఘజియా బాద్ లో యతీ నరసింగానందా అనే వ్యక్తి ఇస్లాం దైవం, సందేశహరుడు మహమ్మద్ ప్రవక్త సొల్లల్లాహు అలైహి వసొల్లం, ఇస్లాం దివ్య గ్రంథం ఖురాన్ ను దూషించి మత సామరస్యానికి, దేశ సుస్థిరతకు, జాతీయ సమైక్యతకు భంగం కలిగించి దేశ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ దేశంలో మత ఉద్రిక్తలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అతనిపై కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో చైతన్య గంగిరెడ్డి, న్యాయవాది వాల్మీకి శివ కుమార్, క్రైస్తవ సంఘం మింటూమనోజ్, పాస్టర్ సూర్య ప్రకాష్, సీపీఐ వినోద్ కుమార్ ,బీఎస్పీ హనుమంతు, ఎస్సీఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ రామకృష్ణప్ప, బీసీ సెల్ సత్యసాయి జిల్లా హిందూపూర్ పార్లమెంట్ రామాంజినేయులు,అహలే సున్నతుల్ జమాత్ కమిటీ అధ్యక్షులు దౌలాసాబ్, మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మకాన్‌దార్, ఇమ్రాన్ అలీ ఖాన్, ఉబేదుల్లా హుసేన్, టిప్పు సుల్తాన్ మానవతా రక్తదాన సంఘం సభ్యులు షేక్ షబ్బీర్ ,సమాజ్ వాది నాయకుడు షౌకత్ , మానవ హక్కుల సంఘం రఫీక్, హ్యూమనిజం అజ్మతుల్లా ఖాన్ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జమీల్, వైఎస్సార్ సీపీ అమానుల్లా, సెల్ ఫోన్ అసోషియేషన్ ఇబ్రహీం పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - అవగాహన సదస్సులో సబ్ కలెక్టర్ నవీన్ కుమార్

ప్రజాభూమి, హిందూపురంటౌన్




సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం వారత్సవాలను పురస్కరించు కొని గురువారం పట్టణంలోని రోటరీ క్లబ్ లో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్ కుమార్, హిందూపురం తహసిల్దార్ వెంకటేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, 2005 అక్టోబర్ 12వ తేదీన రాష్ట్రపతి ఆమోదంతో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. సామాన్యుల చేతుల్లో సమాచారాన్ని ఉంచడం చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. సమాచారం గురించి అడిగితే 30 రోజుల్లోపు అధికారులు అందించాలన్నారు. ఈ చట్టం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాల్సి ఉందన్నారు. చట్టం ఆవశ్యకతను ప్రజలు తెలుసుకోవాలన్నారు. సామాన్యుల చేతుల్లోకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పాసు పతాస్త్రము సమాచార హక్కు చట్టం అన్నారు. ఈ చట్టం ద్వారా సామాన్యులు సైతం ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ సమాచారాన్ని అయినా అడిగి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సమాచార హక్కు చట్టం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు కష్టాల్లో ఉంటే చూస్తూ ఉండే ప్రభుత్వం కాదు ఇది

- నిత్యావసరాల భారం ప్రజలపై పడకుండా చూస్తున్నాం : ఎమ్మెల్యే దగ్గుపాటి
-రైతు బజార్లో విక్రయ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి, అధికారులు
- పామాయిల్ రూ.118, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.127లకే విక్రయాలు

ప్రజాభూమి, అనంతపురము



ప్రజలు కష్టాల్లో ఉంటే చూస్తూ ఉండే ప్రభుత్వం తమది కాదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ప్రస్తుతం నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వంటనూనె ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా రైతు బజార్ లో ప్రత్యేక విక్రయ కేంద్రాలను ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. అనంతపురం రైతు బజార్ లో వంట నూనెల కొనుగోలు కేంద్రాన్ని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మతో పాటు ఇతర ఉన్నతాధికారులు ప్రారంభించారు. ప్రస్తుతం పామ్ ఆయిల్ మార్కెట్ లో 130 రూపాయలకు పైగా విక్రయిస్తుండగా,బిరైతు బజార్లో 118 రూపాయలకే అందుబాటులోకి తెచ్చారు. సన్ ఫ్లవర్ ఆయిల్ 140 రూపాయలకు పైగా ఉండగా, 127 రూపాయలకే విక్రయిస్తున్నారు. ఈ విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఇందులో భాగంగా గత నెలలో సన్న బియ్యంతో పాటు కందిబేడలు మార్కెట్ ధర కన్నా తక్కువగా విక్రయించే విధంగా రైతు బజార్లో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పుడు వంటనూనెలు ధరలు పెరిగిన నేపథ్యంలో ఆయిల్ మిల్లర్లతో చర్చించి మార్కెట్ ధర కన్నా తక్కువ ఉండేలా విక్రయాలు చేపట్టినట్లు వివరించారు. గతంలో నిత్యవసరాలు ధరలు పెరిగితే.. ఏ రోజు ప్రభుత్వం పట్టించుకున్న పాపన్న పోలేదన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం ఎంతో బాధ్యతగా ప్రజలకు ఆ భారం పడకూడదన్న ఉద్దేశంతో ధరలు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 20 చోట్ల ఈ వంటనూనె కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## "పల్లె పండుగ"ను జయప్రదంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము



పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అనంతపురం జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఆదేశించారు. పంచాయతీ వారోత్సవాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 14 నుండి 20 తేదీ వరకు నిర్వహించే పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవం గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని పండుగ వాతావరణంలో ప్రారంభించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించే విధంగా సాగాలన్నారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను విధిగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయితీలలో చేపట్టే పనులకు అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఈ నేపథ్యంలో భూమి పూజ చేసే కార్యక్రమాల ఫోటోలను తప్పనిసరిగా పోర్టల్ లో నిక్షిప్తం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. జిల్లాలోని ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం ద్వారా ఏ పనులు చేపట్టాలో గుర్తించాలని, మొక్కలు నాటే కార్యక్రమం, రోడ్లు తదితర పనులను చేపట్టే విధంగా చూడాలన్నారు. చేపట్టబోతున్న పనులను గతంలో చేపట్టలేదని ఏఈ, డిఈ, ఈఈ, ఇలా పై స్థాయి వరకు సర్టిఫై చేయాలని, పనుల జాబితాను గ్రౌండింగ్ చేసిన పనులన్నీ జియోట్యాగ్ చేయాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి ప్రత్యేక అధికారులు జిల్లాలో నిర్వహించే ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందే విధంగా, అభివృద్ధి చెందే విధంగా వేగవంతంగా, నాణ్యతతో, చిత్తశుద్ధితో ప్రతి ఒక్క జిల్లా, మండల, గ్రామ, అధికారులు అందరూ ఒకే వేగంతో పనిచేసి జిల్లా రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీమ్ భాష, డిపిఓ, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీ లు, ఏపిఓలు, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఈఈలు, డిఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకారంలో లేపాక్షి దుర్గమ్మ.

### రమా నందన్ నేతృతంలో నవరాత్రి పూజలు.

ప్రజా భూమి, లేపాక్షి



శిల్పకళారామంగా పేరొందిన లేపాక్షి వీరభద్ర ఆలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గా మాతగా భక్తులకు దర్శన మిచ్చింది. వీరభద్రా లయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగు తున్నాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవతో వీరభద్రా లయం లో పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు దుర్గాదేవి, వీరభద్ర స్వామికి అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవిని దుర్గా మాతగా అలంకరించారు. అనంతరం దుర్గాదేవికి కుంకుమార్చన పూజా కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున ,పురావస్తు శాఖ సహాయకులు రాము లతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 14 మంది బాలలను రెవిన్యూ సిబ్బందికి అప్పగించిన పోలీసులు



ప్రజాభూమి,మడకశిర

ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పోలీసులు మడకశిరలో సీఐ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది దుకాణాల వద్దకు వెళ్లి పని చేస్తున్న మైనర్ బాల, బాలికలను 14 మందిని గుర్తించి రెవిన్యూ సిబ్బందికి అప్పగించారు. మైనర్లను పనిలో ఉంచుకోవడం నేరమని దుకాణదారులకు సూచించారు. బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - అవగాహన సదస్సులో సబ్ కలెక్టర్ నవీన్ కుమార్

ప్రజాభూమి, హిందూపురంటౌన్

సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ నవీన్ కుమార్ పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం వారత్సవాలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని రోటరీ క్లబ్ లో వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్ కుమార్, హిందూపురం తహసిల్దార్ వెంకటేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, 2005 అక్టోబర్ 12వ తేదీన రాష్ట్రపతి ఆమోదంతో సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. సామాన్యుల చేతుల్లో సమాచారాన్ని ఉంచడం చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. సమాచారం గురించి అడిగితే 30 రోజుల్లోపు అధికారులు అందించాలన్నారు. ఈ చట్టం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాల్సి ఉందన్నారు. చట్టం ఆవశ్యకతను ప్రజలు తెలుసుకోవాలన్నారు. సామాన్యుల చేతుల్లోకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పాసు పతాస్త్రము సమాచార హక్కు చట్టం అన్నారు. ఈ చట్టం ద్వారా సామాన్యులు సైతం ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ సమాచారాన్ని అయినా అడిగి తెలుసుకోవచ్చు అన్నారు. ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ దుర్వినియోగం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సమాచార హక్కు చట్టం కార్యకర్తలు పాల్గొన్నారు.



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677